కలదో లేదో

[నాటికలు]

Acc. No 7700

రచయిత:

ఎన్. ఆర్. చందూర్

పబ్లిషర్సు:

కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో

రాజమండ్రి

అన్ని హక్కులూ
రచయితవి

వెల
రూపాయి

Acc. No. 7700

మొదటి ముద్రణ: 1955

శ్రీ కొండపల్లి ముద్రాశాల, రాజమండ్రి.

విషయ సూచిక

కలదో లేదో	...	...	1 పేజీ
అనామార్గం	...	...	34 ,,
ఏర్పాటు	...	...	45 ,,
కవిగారి మోసం	...	...	56 ,,

కలదో లేదో

రెండంకాల నాటిక

పాత్రలు

గవరయ్య	...	పల్లెటూరు రైతు
మాణిక్యాలరావు	...	పార్టీ పెద్ద
హృదయానందం	...	మాణిక్యాలరావు కొడుకు
సత్యకీర్తి వాసు }	...	బావా బావమరుదులు
సీమంతిని	...	యింటి పెత్తనదారు
తటిల్లత	...	తల్లిచాటు పిల్ల
అరుంధతి	...	తల్లి

కలడో లేడో

[రెండంకాల నాటిక]

వాసు వయసు 26. బుష్కోటూ, నలిగిపోయిన తెల్ల పంట్లామూ వేసు కుంటాడు. క్రోమియం స్ట్రాపుతోవున్న పెద్దవాచీ అతనిచేతికి కంకణంలా వుంటుంది. అయినప్పుడూ కానప్పుడూ నవ్వు తెప్పించుకోగలడు. చెదరని మనసు అతనికి అంగరక్ష.

గవరయ్య 50 యేళ్ళవాడు. పల్లెటూరి రైతు. నొప్పించేవిషయమైనా సూటిగా మాట్లాడుతాడు. బనీనుజేబులో పొగాకుచుట్ట ఎప్పుడూ అవసరానికి అందుబాటుగా వుంటుంది.

మాణిక్యాలరావు వయసు 52. ఆరితేరిన ఘటం. కావల్సినంత దేవుడిచ్చాడు కనక, రాజకీయాలు—నష్టం రానంతవరకూ—అతనికి కాలక్షేపం. తొణకడు—బెణకడు. పూర్వులదగ్గిర్నుంచి తెచ్చుకున్న దర్జా మాటలోనేకాక, స్వభావంలో కూడా వెళ్ళబోస్తాడు.

స్థలం—మాణిక్యాలరావుగారి సావిడి. మూడు కర్రకుర్చీలూ, ఒక పొడుగాటి బల్లా, రెండు చేతుల కుర్చీలూ వుంటాయి. గోడకి వేలాడదీసిన బొజ్జ వినాయకుడి పటం కాస్త వంకరగా వుంటుంది. ముగ్గురూ మూడుచోట్ల కూచునివుంటారు.

మధ్యాహ్నంవేళ

వాసు—(రాగయుక్తంగా).

కలడందురు దీనులడ యెడ
కలడందురు పరమయోగి గణములపాలన్
కలడందు రన్నిదెసలను
కలడు కలండనెడువాడు కలడో లేడో.

గవ—భేషుగ్గా అన్నావయ్యా—బలే భేషుగ్గా అన్నావ్. ఎవడు చూసొచ్చాడు చెప్పూ—మట్టి మట్టిలో కలుస్తుంది—అంతే! నోటికొచ్చింది వాడు అంటూంటాడు.

మాణి—అది కాదు గవరయ్యా ! భగవంతుడు 'లేడు' అనేందుకంటె, 'ఉన్నాడు' అనేందుకు ఎక్కువ ఆధారాలున్నాయి. చార్వాకుడి మతానికి ఈ పవిత్రావనిలో అస్కారం లేదు. వేదఘోషలో ఆర్యులూ, ఉపనిషద్వాక్యంలో మహర్షులూ కాలానికి కట్టుబడని సత్యస్వరూపం తెలుసుకున్నారు. శంకరాచార్యుడు తన గీతాభాష్యంలో ఏం చెప్పాడనుకున్నావ్ ?

గవ—అదే వద్దండి—మాణిక్యాలరావుగారూ ! శంకరాచార్యులూ, పురాణం శాస్త్రుల్లూ ఏంచెప్తే నాకేం ! మీరేమంటారు ?

వాసు—మామయ్యా — గవరయ్యబాబుకి సెకండ్ హేండ్ సరుకు పనికిరాదు. అంతా Untouched by hand కావాలి.

గవ—అదేమిటి—సీనయ్యా అలా అంటావ్. అంటూచ్చుడా—హరిజన ఫండుకి నేనూ కాస్తో కూస్తో ముట్టజెప్పాను. ఈచేత్తో యిచ్చేది, ఆచేతికి తెలియకూడదన్నారు. కనక పట్టీలో పేరేయించుకోలేదు—అంతే.

వాసు—Untouched by hand—అనగా చేయి తగలకుండా తయారైన కంపెనీ సరుకన్నమాట. ఇంతకీ నీ వోటు ప్రగతీ పార్టీకేనా ?

గవ—కాక ?

మాణి—గవరయ్యా, నీలాంటి హుందా రైతు ఆ పార్టీలో వుండటం మాకు తలవంపుగా వుంది. ప్రగతీ పార్టీకి భవిష్యత్తు లేదు. ఆ పార్టీసభ్యులకి ముందుచూపు లేదు. నీతీ జాతీలేని వెర్రికుట్టెలు వాళ్ళు.

గవ—మాణిక్యాలరావుగారూ, నన్నేమన్నా అనండి పడతానుగాని-మా పార్టీ ననకండి. ధర్మపన్నాలు చెబుతూ రైతుల్ని పీల్చి పిప్పిచెయ్యరు మావాళ్ళు.

మాణి—ఎంతమాట గవరయ్యా! మన వూరికీ, ట్రంకు రోడ్డుకీ కంకర్రోడ్డు వేయించింది మాపార్టీ—మా సంస్కృతి పార్టీ—కాదూ! వేసంగికి చెరువు తవ్వించిం దెవరి పార్టీ వోయ్! సంస్కృతిపార్టీ ప్రజల హక్కులకోసం పోరాడుతుంది.

గవ—ఎక్కడ—నల్లకొట్లోనా ?

వాసు—అక్కడ పరమశివుడు తన జటాజూటంతో విలయనృత్యం చేస్తాడు. మేము తియ్యబోయే పిక్చర్లో అది కూడా వుంటుంది.

గవ—ఏం ? సినీమాతీస్తావా—నాయనా! అంత ఖర్మమేమొచ్చింది, నాలు గెకరాలు దున్నుకోక!

వాసు—థాంక్సు. నేను కళోద్ధారణకై పుట్టాను.

గవ—మాటలు నేర్చావే—శీనయ్యా!

మాణి—మా శ్రీనివాసమూర్తి పట్నవాసపు దర్జా అంతా అలవరుచుకున్నాడు. నాయనా, పట్నంలో అప్పు డప్పుడు మహనీయు లిచ్చే లెక్చర్లు వింటూంటావా ?

వాసు—దినమూ అదేపని. వినక లేక చెవులు హోరెక్కి పోతాయి. వెనక హిట్లరు—చచ్చి స్వర్గానో, నరకానో వున్నాడు—ఒక్కొక్క రోజున పన్నెండు చోట్ల వుప న్యాసాలు యిచ్చేవాడట. నేను నిత్యం పన్నెండు వుప న్యాసాలు వింటాను పట్నంలో.

గవ—పట్నంలో మనుష్యులకి వూకదంపుగా వాగడం మినహా మరొక పనిలేదు కాబోలు. ఇక్కడ పురాణం సాస్త్రుర్లు యింటింటికీపోయి పిలుచుకొచ్చినా పందమంది పోగవరు. అదెందుకు పోనిద్దురూ ! మాణిక్యాలరావు బాబూ, అబ్బాయి ఎప్పు డొస్తాడు ? సీమనుంచి ఒక తెల్లదాన్ని వెంటబెట్టుకు రాడుకదా !

వాసు—హృదయానందంబావ ఆమాదిరి పోకిరీ కాదు. మామయ్య యీనాడు కాకపోతే రేపైనా మంత్రి అవడం ఖాయం. వాళ్ళ నాన్న Political future కు దెబ్బ తగల నివ్వాడు.

గవ—అయితే చూస్తూ చూస్తూవుండగా మాణిక్యాల రావుగారు మంత్రి అయిపోతారన్నమాట.

మాణి—మీా అందరి అభిమానం, ప్రాపకం...

గవ—నాలాంటివాడి కెంత బాబూ! గుడ్డికన్ను తెరిస్తే మూస్తే యెంత!

వాసు—ఈ గుడ్డికన్ను గుప్పెట్లోవున్న వోట్లసంఖ్య చెప్పనా ?

గవ—కన్నుకి గుప్పె కేమిటయ్యా — మహాషోకుగా మాట్లాడుతున్నావ్ !

వాసు—దాన్నే యింగ్లీషులో...

గవ—వొద్దు బాబూ. ఇంగ్లీషువాడు పోయినా భాషా దాస్యం మనల్ని వొదలడంలేదు.

మాణి—చూడు, గవరయ్యా, అక్కడే మీ పార్టీ అడుసులో కాలేసింది. ఒక శుభోదయాన మనం యింగ్లీషు రద్దు చేశామనుకో. ప్రజాజీవితం యేమైపోతుంది?

వాసు—అప్పచ్చి అయిపోతుంది.

మాణి—ప్రజాజీవితం స్తంభించిపోతుంది. కోర్టులూ, రైళ్లూ, తపాలా వ్యవహారాలూ, విమానశాఖా—ఠక్ మని బందైపోతాయి. ఇంగ్లీషుస్థానే మరొక భాషని మనం నేర్చుకునే దాకా, యీ సమస్యని వోర్పుతో పరిశీలించాలి. ప్రగతి పార్టీ పంథా మేమెంతమాత్రం అమోదించలేం.

గవ—ఏం బాబూ—మీ పార్టీలో వాళ్ళంతా ధనవంతులు. మీ అబ్బాయిల్ని దూరపుసీమలికి చదువులకని

పంపిస్తారు. అసలు సంస్కృతిపార్టీయే భాగ్యవంతుల పార్టీ. వాళ్ళకి మా కష్టసుఖాలు అంటవు.

వాసు—మామయ్యా, నేనేపార్టీకి చెందుతాను?

సీమంతిని ప్రవేశం, 23 ఏళ్ళు, చామనచాయ, కోలమొహంలోని చక్రాల్లాటి కళ్ళు అందరినీ ఆకర్షిస్తాయి. మాటకి మాట చెప్పగలిగే స్వభావం. చీర, జాకెట్టూ నవనాగరకత సూచించకపోయినా నాజూకు కనిపింపజేస్తాయి. మాణిక్యాలరావు భార్య చనిపోవడంచేత కూతురు సీమంతినినే యింటికి పెత్తనదారు. అప్పట్లో బిడ్డగా వున్నప్పుడే సీమంతినిని వాసుకి యిద్దామనుకున్నారుగాని కాలం ఖర్మం కలిసిరాక పోవడంవల్ల ఆ మూడు ముళ్లూ పడలేదు.

సీమంతిని—(వెటకారం ఒలకపోస్తూ)—ఓహో—గుడ్లగూడ యింకా యిక్కడే వున్నాడే! ఏంబావా, పట్నం ప్రయాణం వాయిదాపడిందా?

వాసు—కాదు, సీమంతినీ, హృదయానందం యీపూట వస్తున్నాడని తెలిసి...

సీమం—నిజమా—నాన్నా!

మాణి—అవును తల్లీ.

సీమం—(యింకా కూచోకుండానే అన్నయ్య యెంత మారిపోయివుంటాడో! కాస్త తెల్లపడికూడా వుంటాడు—సీమగాదూ వెళ్ళింది!

వాసు—బావ బూడిదరంగుమనిషి (సీమంతిని పక్కగా వెళ్ళి నుంచుని యేదో ఆలకిస్తున్నట్టు) జట్కాచప్పుడు... (దూరంలోకి చూస్తూ) 'అదిగో ద్వారక...ఆలమందలవిగో...

గవ—హుషారైన మనిషి సీనయ్యాబాబు.

సీమం—అదుగో చిన్నన్నకూడా వస్తున్నాడు. ఆవి డెవరు చెప్మా... యెత్తుమడమలజోళ్ళూ, హాండ్ బాగూ, మూతిమీద జేబురుమాలూ (వాసుతో ప్రయివేటుగా) బావా, ప్రబంధకన్య మనగృహం పావనం చెయ్యబో తోంది.

వాసు—నా స్వప్నసుందరి, యీమే!

సీమం—ఎన్నో స్వప్నసుందరి, బావా?

ప్రవేశం, ముందు సత్యకీర్తి. మాణిక్యాలరావు రెండో కొడుకు. "సుపుత్రా కొంపపీకరా" బాపతు. మొండిఘటం. తిట్లూ దీవెనలూ అతనిని కదిలించలేవు. వాసువయసే. హాఫ్‌సూటూ, కాళ్ళకి చెప్పులూ, రాత్రిళ్ళకూడా అతను హాట్ తీస్తాడో తియ్యడో అనుమానం. హాట్ యిటూ అటూ సవరించుకోవడం, నెత్తి మీదనుంచి చేతిలోకితీసుకోవడం. చేతులోనుంచి తీసి నెత్తిమీద పెట్టుకోవడం— అతనికి అలవాటు. ఓటమి అనేది అతని నిఘంటువులో లేదు.

అతని వెనక బెరుకుబెరుకుగా నుంచుని సువాసనేకాక కాంతిని కూడా విరజిమ్మే కన్య తటిల్లత. సీమంతిని చెప్పినట్టు ఎత్తుమడమల జోళ్ళు, హాండ్‌బాగ్ ప్లాస్టిక్‌ది, మూతిమీద రుమాలు, చోళీ, ముదురురంగు సిల్కుచీరె, బాబ్‌డ్ హెయిర్ మొద లైన వేషాలన్నీ కలిసి తటిల్లతని స్వప్నసుందరుల లిస్టులో చేరుస్తాయి. ఈ షోకు లన్నింటికీ వెనక ఒక లేత హృదయం లేకపోలేదు. సీమంతినికంటె ఒకయేడు పెద్దదైనా అయి వుండవచ్చు—చిన్నదైనా అయి వుండవచ్చు.

ఇక హృదయానందం. డబుల్ బ్రెస్ట్ కాటన్ సూటూ, నెక్టై. కాలిజోళ్ళ పాలిష్ మెరుస్తూవుంటుంది. ఒక చూపువాసి పొడగరి. వయస్సు 27—29 మధ్య. మనుషులందరూ కొత్తగా కనిపిస్తూవుంటా రతనికి.

మాణి—(ఎదురెళ్ళి కొడుకుని కాపలించుకోడు—కాని మొహంలో సంతోషం కనిపిస్తుంది) అమ్మాయ్—తొందర

రగా కాఫీపెట్టించు. (సీసుంతిని లోపలికి వెళుతుంది. సత్య కీర్తి మినహా మిగతావాళ్ళు కూచుంటారు.)

సత్య—నేను మీనంబాకమ్‌లో కాయకపోతే తను తిన్నగాపోయి డ్యూటీలో జాయినవుదా మనుకున్నాడు.

మాణి—(హృదయానందాన్ని) అట్లారా—అబ్బాయ్ !

హృ—ఇప్పుడైతే మాత్రం! రానూ పోనూ జట్కా కట్టించు కొచ్చాను. రాత్రి మెయిల్‌కి వెళ్ళిపోవాలి.

గవ—ఏంబాబూ హృదయానందం రంభలాటిపిల్లని వెంటేసు కొచ్చావ్ ! గవరయ్యమాట పొల్లుగాదు, సీమలో దొరసానులు కాక మన పిల్లలుకూడా వున్నారా, నాయనా !

హృ—గవరయ్యా, పొరబడుతున్నావ్. ఆ అమ్మాయి సత్యకీర్తి స్నేహితురాలు—తటిల్లత.

గవ—అట్లాగా-పొలంబోవాలి, మాణిక్యాలరావుగారూ, నేనెళ్ళొస్తానండి. (గవరయ్య నిష్క్రమిస్తాడు.)

మాణి—మనం లోపలికి వెళ్దాం. (హృదయానందం ఒక్కడే తండ్రిని అనుసరిస్తాడు. సత్యకీర్తి సంజ్ఞ చెయ్యగా తటిల్లతకూడా వారిద్దరి వెనకాలే లోపలికి వెళుతుంది.)

వాసు—(ఎవరూ వినడం లేదుకదా అని ఇటూ అటూ చూచి) కీర్తీ, నన్నుతిట్టి లాభమేమిటి ? నెల్లాళ్ళ క్రితం పదివేలు పట్టుకెళ్ళాం. మళ్ళీ డబ్బుమాట ఎత్తితే వీధిలోకి తరుముతాడేమోనని, ఆయనపార్టీ మద్దెల మోగిస్తు

న్నాను. నువ్వు బండి దిగేదాకా, మామయ్యకి నువ్వు వస్తున్నట్టే తెలీదు. ఎంత Dramatic suspense create చేశావూ! నువ్వు బండిదిగడం చూసి మామయ్య నామీద ఒక glance పారేశాడు. కాని, నేను కళ్ళు కిందికి దించేసుకుని నిలువెల్లా గడగడలాడా నంటే నమ్ము!

సత్య—వేసవికాలం — మిట్టమధ్యాహ్నంవేళ గడగడలాడేది నువ్వొక్కడివే! కార్యసాధనకి మార్గం ఆలోచించావా లేక వాజమ్మలా ఆ గవరయ్యతో పొగాకు ధర గురించి.........

వాసు—ఛట్—నీకు అభం శుభం తెలీదు—కీర్తీ!

సత్య—ఏంచేస్తున్నట్టు — యిక్కడ దిష్టిబొమ్మలా కూచుని. అక్కడ స్టుడియోవాడు.........

వాసు—ఫిలిం ప్రొడ్యూసర్‌కి స్టుడియోవా డొక పెనుభూతం—వెంటాడే నీడ.

సత్య—కట్టిపెట్టవోయ్ వెధకబుర్లు! కార్యసాధనకి మార్గం?

వాసు—క్రితంసారి సీతుంతిని కొద్దిగా రికమెండ్ చేసింది. ఇప్పుడా సిఫారసుకూడా వుండదు.

సత్య—అయితే— మన ఫిలిం మధ్యలో ఆగిపోవల్సిందే!

వాసు—ఎన్ని ఆగడంలేదు కనక!

సత్య—అదిజరగదు. సత్యకీర్తి బొందెలో ప్రాణం వున్నంతవరకూ అదిజరగదు.

వాసు—జరగదు.

సత్య—నువ్వు భట్రాజువి, బావా.

వాసు—సీమంతిని సలహా అడుగుదామా ?

సత్య—వాసూ, ఈ పల్లెటూరు రాగానే నీకు మతి పోయింది. ఆడవాళ్ళ నెక్కడయినా సలహా అడుగుతారటయ్యా — దేవా ! ఆడది ఆభరణం, అలంకారం. 'స్త్రీబుద్ధిః...' అదేదో అంటారు సంస్కృతంలో.

వాసు—తటిల్లత భలే చురుకైన పిల్ల.

సత్య—అప్పుడే కన్నేశావ్ ! చూడు—తటిల్లతజోలికి పోకు. కిందు మీదైతే మసిద్దరం పొడుచుకోవలసి వస్తుంది.

వాసు—అవును—మామయ్య దగ్గిర ఒక్కటే పిస్తోలు వుంది—రెండు లేవుగా. అలాచూడు, తటిల్లతే యిటు వస్తోంది.

మొదట కనిపించినంత మురిగిలా వుండదు తటిల్లత. కాస్త ధైర్యం వస్తుంది. నటకుడు ప్రేయసిని ఆహ్వానిస్తున్నట్టు ముందుకివెళ్తాడు సత్యకీర్తి 'oh—dear' అంటూ.

తటి—(ప్రవేశించి) మీ నాన్నగారు చాలా మంచివారు. ఎంత ఆదరం, ఎంత మర్యాద ! (ఆమె చీరె, వేషం మారివుంటాయి, ఎత్తు మడమలజోళ్ళు లేవు కాళ్ళకి.)

వాసు—(వెకిలిగా చూస్తూ) ఏమనుకున్నారేమిటి ? మా మామయ్య ధర్మరాజు.

సత్య—మా నాన్న హరిశ్చంద్రుడు.

వాసు—మా మామయ్య ఆపద్బాంధవుడు.

సత్య—మా నాన్న నలకూబరుడు.

వాసు—మా మామయ్య దేవేంద్రుడంతవాడు.

సత్య—మా నాన్న ఈసారి ఎలక్షనులలో నెగ్గడం ముమ్మాటికీ నిజం.

వాసు—మా మామయ్య మంత్రి అవడం అక్షరాలా ఖాయం.

తటి—నన్నింకో నాలుగురోజులపాటు వుండమని మీ నాన్నగారూ, సీమంతినీ బలవంతం చేస్తున్నారు.

వాసు—బావుంది. సత్యకీర్తి, పట్నంలో నీకు తొందర పనులుంటే నువ్వు ముందుపో. రెండురోజులు పోయిన తర్వాత తటిల్లతని వెంటబెట్టుకు నేనొస్తాను.

సత్య—అదెలా?

తటి—అయితే మీరూ వుండండి.

సత్య—అదెలా?

తటి—లేకపోతే వెళ్ళండి.

సత్య—అదెలా? (బిక్కమొహంపెడతాడు.)

('తటిల్లతా!' అని లోపల్నుంచి పిలుపు)

సీమంతిని పిలుస్తున్నారు. (పిలుపుకి సమాధానంగా) వస్తున్నానండి. (తటిల్లత లోపలికి పిట్టలా తుర్రుమంటుంది.)

సత్య—వాసూ—యిదేమిదిటి కథ యిలా క్రాస్‌గా తిరిగింది!

వాసు—ఏమీ లేదు—నువ్వు ముందుపో.

సత్య—తటిల్లతని యిక్కడ వొదిలేసే?

వాసు—ఆడదానికోసం అంత కరువువాచి లేరిక్కడ. అంత అల్లాడిపోతావేం ఆవిడకోసం! ఎవరూ కొరుక్కుతినరు.

సత్య—అవునురా—నాయనా— అవును. తటిల్లతని బుక్ చేసేందుకు నే నెంత శ్రమపడ్డానో నీకేం తెలుసు? ప్లాన్—ఎంత పెద్దప్లాన్ వెయ్యవలసి వచ్చింది. సినిమా రంగంలోకూడా శీలవతులు వుండటానికి వీలుందని ఆ అమ్మాయి తల్లిని వొప్పించేటప్పటికి నా తలప్రాణం తోకకి వచ్చింది. "మా అమ్మాయి బి. ఎ. పాసయింది. ఏదో వుద్యోగం చేసుకుంటుంది. ఈ సినిమాలు మా కెందుకు, నాయనా" అనేది ఆవిడ తల్లి. 'అదిగాదండీ—అత్తగారూ! నేను ఫలానా మాణిక్యాలరావుగారి రెండో అబ్బాయిని. మీ అమ్మాయిని గురించి నేను హామీ యిస్తున్నాను. తటిల్లతకి ఎల్లవేళలా తోడునీడవలె వుంటూ నేను కాపాడు తాను' అని మాటయివ్వగా, ఆమె అనుమతించింది.

వాసు—మరి ఈ సంగతి నాకింతకిపూర్వం చెప్పలేదేం?

సత్య—చెప్పాను. నీబుర్ర చురుకైనది కాదు. ఒకటి రెండుసార్లు 'ఎక్కడికి వెళ్తున్నావ్' అని నిలదీసి అడిగావ్— జ్ఞాపకముందా? నా చిరునవ్వులోని నిగూఢభావార్థం గ్రహింప నేరకపోతివి.

సూటు మార్చుకుని తెల్లటి కలంకత్తాలింపుపంచె, సిల్కులాల్చీ వేసుకు హృదయానందం ప్రవేశిస్తాడు. పచ్చెళ్ళకొంగు లాల్చీ జేబులోపెట్టుకోడం హృదయానందానికి అలవాటు.

హృ—ఏమిటి మంతనాలు సలుపుతున్నారు! మీరిద్దరూ కృష్ణార్జునులుగా—సీమంతిని అంది.

వాసు...హృదయానందం బావా, సీమంతిని చెలిపిదని నీకు తెలియదూ?

హృ—ఏవో ఫిల్ములు తయారుచేస్తున్నారట మీరు!

సత్య—అబ్బే—ఒక్క ఫిలిం, ఈమధ్య దిగితేచాలు,

హృ—మనదేశంలో ఁఱక్షోపలక్షలకి సినీమాకి మించిన కాలక్షేపం తెలీదుటగా!

వాసు—ఈ మధ్య భరతనాట్య మంటూ వొకటి వచ్చింది—నువ్వు వినలేదేమో! బావా, మా ఫిలింలో నాట్యమూ, సర్కసీకాకుండా, పప్పెట్ షోకూడా యిరికిస్తున్నాం.

హృ—బావుంది, కాని యీ దేశంలో సోమరితనం, వృథాప్రయాసా దిన దినానికీ పెరుగుతున్నాయి. మీరీ ఫిలిం యెందుకు తీస్తున్నట్టు?

వాసు—కళకోసం, బావా.

హృ—ఇదో కొత్త పూతపదమా? కళకోసం నువ్వెందుకు చెయ్యాలి—నీపని నువ్వు చూసుకోక.

సత్య—కళోద్ధారణే మాపని.

హ్యూ—భేష్—సత్యాకీర్తి, నువ్వు చివరికి యిలా తయారయ్యా వేమిటి?

సత్య—పెద్దలు పిన్నల్ని దిద్దబోవడం సంప్రదాయం.

హ్యూ—ఈ దేశం యిక్కడి ప్రజా ఈ నాలుగేళ్ళలోనూ గుర్తుకి రానంతగా మారిపోయారు.

వాసు—మార్పు అభివృద్ధికి మూలకందం.

హ్యూ—పిడుక్కీ బియ్యానికీ వొకటేనా?

ముగ్గురూ యెడంచేతివైపునుంచి తెరలోకి పోతూవుండగా కుడిచేతివైపునుంచి మాణిక్యాలరావూ గవరయ్యా ప్రవేశిస్తారు.

మాణి—పిడుక్కీ బియ్యానికీ వొకటేనా, గవరయ్యా! మాటకి కాస్తసబబు వుండాలి. కష్టానికీ సుఖానికీ యిన్నేళ్ళబట్టీ మనం వొకటయ్యాం, నువ్వు మావైపు మొగ్గావంటే ప్రగతీపార్టీకి ఈ నియోజకవర్గంలో వొక్క వోటు పడదు.

గవ—ఇందు కోసమూ పొలం బోతూవుండగా కబురు పెట్టారు! మీరిలా అడగడం యేంధర్మం? మీ మంచి సెబ్బరలు మీరు చెప్పండి. మా వాళ్ళకి తోచినది మా వాళ్ళు చెబుతారు. ఎవరి కివ్వాలనుకుంటే ప్రజలు వారికి వోటిస్తారు.

మాణి—అది ప్రమాదకరమైన మార్గం. ప్రజల్నీ ప్రజాబలాన్నీ యింకా నమ్ముతున్నావా, గవరయ్యా! ప్రజలు గొర్రెలు. అందరూ పల్లకీ యెక్కాలనే విచిత్రధోరణి ప్రజలది. సమర్థుడైన నాయకుడు ప్రజాసందోహాన్ని తన గోటి మీద ఆడిస్తాడు. మనకిప్పుడు సమర్థుడైన నాయకుడు

కావాలి. ప్రజలకేం తెలుసు—వెర్రి వెంగళాయిలు. నేను వేదికయెక్కి 'గవరయ్యా పచ్చిరౌడీ—అతను ఫలానా రోజున యిలా చేశాడు; ఫలానా రోజున అలా చేశాడు' అంటూ యేకరువు పెడితే, అవునంటారు. తక్షణం నువ్వో అదే గద్దెయెక్కి 'ఈ మాణిక్యాలరావుగారు బూటకాల మనిషి. కాంపవుండు వడ్డీలతోనూ, రైసుమిల్లులతోనూ సంపాయించిన పాపిష్టిసొమ్ము యీయనిది' అంటే—దానికీ అవునంటారు. తలలూపడమే వారి లక్ష్యం. ప్రజాసమూహ మనేది పదార్థమనుకో. ఆ పదార్థంలో చైతన్యం తీసుకు వచ్చేందుకు నాయకుడు అనే శక్తి కావాలి. నాయకుడు శక్తి—ప్రజ పదార్థం. నాయకుడు పురుషుడు—ప్రజ ప్రకృతి నాయకుడులేని ప్రజ జడము. అంచేత ప్రజల విద్యుక్తధర్మ మేమనగా సరిఅయిన నాయకుణ్ణె యెన్నుకోవడం.

గవ—మాణిక్యాలరావుగారూ, నేనంత చదువుకున్న వాణ్ణి కాను. నాకుతోచిన రెండుముక్కలు చెప్పనా? 'ఏమోయ్ గవరయ్యా' అంటే 'ఏమండీ మాణిక్యాలరావు గారూ' అంటూ గడుపుకొచ్చాం. మూడేళ్ళక్రితం మీ దొడ్లో గడ్డివాము అంటుకున్నప్పుడు పార్టీకక్షలు ఎన్నికల్లో గాని యిలాటప్పుడు కాదని మంటలార్పడానికి ముందుకి దూకింది. ఈ గవరయ్యే. మా రెండోదానికి ముహూర్తం పెట్టుకున్న తర్వాత డబ్బుదొరక్క గిజగిజలాడుతూ వుంటే, మూడో కంటివాడికి తెలీకుండా మూడువందలూ చేతిలో

పోశారు మీరు—అప్పే అనుకోండి. ఆ అపనులో ఆమెకు నే నాథుడెవరు? ఆఖరికి మా పార్టీ కార్యవర్గి వెంకుపంతులు పెట్లో నాలుగువేలు పెట్టుకుని నిర్మోగమాటంగా లేదు అన్నాడు. అంచేత నాకు మీమీదెప్పుడూ గురే. మనిద్దరి మధ్యావున్న ఈ మాటా మంతీ మనపిల్లలమధ్యేది చెప్పండి? మా గౌతమయ్యనీ లచ్చన్ననీ, మీ హృదయానందం, సత్యకీర్తి ఒక్కనాడుకూడా చూడలేదు. ప్రగతిపార్టీ కార్యకలాపాల్లో మా లచ్చన్న వెంకుపంతులు దగ్గిర తరిఫీఖవుతున్నాడు. మీవాళ్ళ దృష్టివేరు; మావాళ్ళచూపు వేరు.

మాణి—మనిద్దరి దృక్పథాలలోమాత్రం ఆ తేడా లేదూ? అయినా యిద్దరం ఒకే గ్రామంలో యిన్నేళ్ళూ బతికాం,

గవ—మీ అబ్బాయిలూ అమ్మాయీ యెలాగావుండరు. వాళ్ళ కెప్పుడూ పట్నమే కావాలి. ఇంక మనిద్దరమూనా? బతికినన్నాళ్లూ బతకం. మనం పోయినతర్వాత నిల్చేది మాటే. మీ పార్టీలోకి మీరు నన్ను రమ్మన కూడదు—నేను రానూకూడదు.

మాణి—ఇంత చెప్పినా బూడిదలోపోసిన పన్నీరేనా? అది కాదు గవరయ్యా—నీ సహాయం నాకు కావాలి.

గవ—సహాయానికేం కావల్సినంత చేస్తాను. కాని నా వోటు నాది. అదేం బాబూ. మీకు దేవతార్చనపెట్టె యెంతో, నాకు పోలేరమ్మ అంత! వస్తా—తర్వాత కలుసుకుందాం.

గవరయ్య వెర్రిపనేమిటి, హృదయానందం రావడమేమిటి—ఒక్కసారే జరుగుతాయి.

హృ—ఏం నాన్నగారూ అలావున్నారు? ఏదో తీవ్రాలోచనలో పడ్డట్టున్నారే!

మాణి—కడుపులో చల్ల కదలకుండా కూచున్నవాడికి, ఈ సంస్కృతి పార్టీవాళ్ళు ఒక గుదిబండ కట్టారు.

హృ—ఎలక్షన్లా?

మాణి—ఆ, ఓడిపోతే చిన్నతనం—గెలవాలంటే డబ్బు తగలెయ్యాలి.

హృ—ఎలక్షన్లు ఒక స్పోర్ట్సు, నాన్నగారూ! క్రికెట్ గానీ హాకీగానీ ఆట అయిపోయినతర్వాత ఆటగాళ్ళందరూ ఒకే బల్లదగ్గిర కూచుని ఖబుర్లాడుకుంటూ కాఫీతాగరూ? ఇవ్వాళ ఒకజట్టు నెగ్గితే, రేపు మరోజట్టు నెగ్గుతుంది. రెండు జట్టులున్నప్పుడు ఒకటి నెగ్గాలి, ఒకటి వోడాలికదా?

వాసు—(హాఠాత్తుగా ప్రవేశించి) మామయ్యా!—జయాపజయములు దైవాధీనములు. కాని ఈసారి మనకి జయము తథ్యము. భగవంతుడు మనపక్షాన వున్నాడు.

హృ—ఎలా తెలుసు నీకు భగవంతుడెప్పుడూ రెండు పక్షాలా షేవింగు సెట్టులోని బ్లేడుమల్లే వుంటాడు.

వాసు—హృదయానందం బావా, భగవంతుడే మన పక్షాన లేనిపక్షంలో తటిల్లత నిక్కడికి పంపడు.

హృ—అదేమిటి ? ఇదొక స్టంట్.

వాసు—ఈ సాయంత్రం యెలక్షన్ మీటింగులో తటిల్లత చేత పాటకచ్చేరీ చేయిద్దాం. సభికులకి చోటుచాలక పోలీసు బందోబస్తు కావల్సివస్తుంది.

హ్రృ—Excellent వాసూ, కొలంబస్ ఖన్నుడయే డిస్కవరీ, ఈ దేశంలో మనుషులకి పూర్తిగా మతులుపోయాయి. మెయిల్ సరిగ్గా పదీ యిరవైకేగాదూ ?

వాసు—మామయ్యా, తటిల్లత వంటింట్లో పీటేసుకు కూచుంది. పద, అక్కడికి వెళ్దాం.

వాసూ, మాణిక్యాలరావూ నిష్క్రమించగా హృదయానందం తను కాని ప్రదేశంలో మసులుతున్నట్టు మొహం పెడతాడు. తటిల్లత ప్రవేశం.

హ్రృ—నువ్విలా వచ్చావేమిటి ? నీకోసం వాళ్ళు వంటింట్లోకి పోతే !

తటి—ఎవరు ?

హ్రృ—నాన్నగారూ, వాసూ.

తటి—నాతో యేంపని వారికి ?

హ్రృ—ఈ సాయంత్రం యెలక్షన్ మీటింగులో నీ పాటకచ్చేరిటగా ?

తటి—ఆ సంగతి యిందాకనే చెప్పారు మీ తమ్ముడుగారు. బండి దిగినప్పట్నుంచి మిమ్మల్ని వొక్కసారిగూడా పలకరించలేదు. మీ చెల్లెలు సీమంతినిని నాకు చూపిరాడని స్తేనా ?

హ్రృ—సీమంతిని చిన్నప్పట్నుంచీ కబుర్లపోగు.

తటి—ఒక్కసారికూడా పల్కరించ లేదని యేమన్నా అనుకున్నారా ?

హ్యా—ఎందు కనుకోడం ?

తటి —మాటవరసకి అడుగుతున్నా.

హ్యా—తటిల్లతా, నువ్వు మెరుపుతీగవే నిజానికి.

తటి— కారణం—ఈ అభినందనానికి ?

హ్యా—హృదయం కారణాలు వెతుకుతుందా ? వెత కదు. ఈ యింట్లో నువ్వొకమాదిరి పరదేశివి—నే నింకో మాదిరి పరదేశిని. లండన్‌లో ఒక్కొక్క సాయింత్రం మాతృదేశం జ్ఞాపకం వచ్చేది. ఎన్నో సినీమాలూ, నాటక శాలలూ కాలం పొద్దుపుచ్చడానికి స్నేహబృందాలూ వున్నా, యెందుకో అకారణంగా, ఈ పల్లె, చిన్నతనంలో నాతో ఆడుకున్న ఆవుదూడ మెళ్ళోని గంటలూ, అమ్మ చేసే చేగోడిలూ, మా వీధిగుమ్మంలో పడుకునే నల్లకుక్కా జ్ఞాపకం వచ్చేవి. నాకు పదేళ్ళు నిండక పూర్వపువి ఈ స్మృతులు. ఈ స్మృతిమాల మూడునెలలు అతి తీవ్రంగా కలవర బెట్టింది. ఈ జ్ఞాపకా లెందు కొస్తున్నాయో నాకు తెలిసేదికాదు. ఒక రోజున అమ్మ చచ్చిపోయిందని కేబుల్ వచ్చింది. అకస్మాత్తుగా, బాధ పంచుకోడంవల్ల యెంత తేలిక అవుతుందో, ఆ సాయింత్రం మార్గరెట్ వల్ల తెలుసుకున్నాను.

తటి—ఆమెని మీ వెంట యెందుకు తీసుకురాలేదు ?

హ్యూ—ఒక్కరోజున నా ఆందోళనపట్ల సానుభూతి చూపినంత మాత్రాన నాతో వచ్చేస్తుందా? ఎంత వెర్రి దానివి, తటిల్లతా? మన ప్రజలదృష్టి చాలా సంకుచిత మైనది. రాజకీయంగా దాస్యబంధాలు సళ్ళాయేగాని మన మింకా బానిసలమే! తరతరాల మూఢాచారాలకీ, అజ్ఞానానికీ, చేతకానితనానికీ బానిసలం.

తటి—మీరు మార్గరెట్‌ని ప్రేమించినట్టున్నారు?

హ్యూ—మార్గరెట్ లాంటి మనిషిని ప్రేమించకుండా వుండగలరా? లండన్‌లో ప్రతిమనిషీ మహారాజులా వుంటాడని భావిస్తారు కొందరమాయకులు. మార్గరెట్‌కి కాలు పోగొట్టుకున్న ఒక తమ్ముడూ, ఒక్క కన్నువున్న తల్లీ వున్నారు. రెండవ ప్రపంచశాంతికి తమ్ముడు కాలూ, తల్లి కన్నూ సమర్పించారు. మార్గరెట్ దినమూ అయిదుగంటలు టైపిస్టుగా పనిచేసి, మూడు కాలేకడుపులు పోషించగా మిగిలినదానితో విశ్వవిద్యాలయంలో చదివేది మార్గరెట్‌ని మర్చిపోలేను. ఆమె దీనవదనం మరపుకిరాదు. మార్గరెట్ ప్రేమానుభవం నాజీవితపరిణామంలో ఒకఘట్టం. ఏది ప్రేమ—దేశంకోసం కాలూ కన్నూ అర్పించిన యిద్దరు వ్యక్తుల్ని కనిపెట్టుకు వుండటమా, లేక యవ్వన రక్తంలోని పిలుపాలకించి నన్ను అనుసరించడమా? చెప్పు, తటిల్లతా—నువ్వు కాబోయే ఫిలింస్టార్‌వి—ఏది ప్రేమ?

తటి—నాకు తెలీదు.

హ్యా—మార్గరెట్ ఏంచెయ్యాలంటావ్ ?

తటి—మీ ప్రేమ పొందగలిగిన మార్గరెట్ రాజ మార్గాన్నే పోతుంది.

హ్యా—నా ప్రేమలో ప్రత్యేకతా, ఘనతా లేవు. నాది సామాన్య మానవ హృదయం. మార్గరెట్ దేవత.

తటి—అవును. అందుకే ఆమె ప్రతిబింబితాలైన దయ, ఓర్పు, సౌశీల్యం మీ కళ్ళలో కనిపిస్తాయి.

హ్యా—మీరంతా కలిసి ఏం సినిమా తీస్తున్నారు, తటిల్లతా ?

తటి—నాకంతగా తెలీదండీ, నేను నిజానికి బి. ఎ. పాసు కాలేదు. ఫస్ట్ యియర్ చదువుతూండగా మా నాన్న పోయారు. అమ్మ నాన్న నెప్పుడూ పట్టుచీరలూ, రవ్వలఅడ్డిగె కావాలని వేధించేది. పట్నవాసపు జీవితంలో, వచ్చే నూట యేభై రాళ్ళలోనూ అమ్మ గొంతెమ్మకోరిక లెక్కడ తీర్చ గలడు నాన్న ! ఒక్కొక్క రోజున ఎవరూ చూడకుండా కన్నీళ్లు పెట్టుకునేవాడాయన. అమ్మకి ఎందుకంత యింగితజ్ఞానం వుండేదికాదో ఈనాటికీ నాకు వింతగా వుంటుంది. అఖరికి ఆయన కష్టాలు గట్టెక్కాయి.

హ్యా—పాపం—సగటుమనిషి.

తటి—మనఃపరిపక్వత లేని ఆడపిల్లలకి సినీమాలలో జేరాలనీ, పదిమందిలో తిరగాలనీ వుండటం సహజం. మా యింట్లో ఈ సూత్రం పట్టికొట్టింది. అమ్మకి నాన్నచావు

యిల్లుమారడం, వూరుమారడం మాదిరి అనిపించిందేగాని ఆమె స్వభావంలో పెద్దమార్పేమీ రాలేదు. నన్ను సినిమాలలో జేరమని ఆమె ప్రోత్సహించడం మొదలెట్టింది. 'కుల స్త్రీలు సినీమారంగములో జేరవచ్చునా ?' అను శీర్షికకింద కొందరు కాలేజీవిద్యార్థులూ, కుడీ ఎడమూ తెలీని పత్రికా రచయితలూ రాసిన వ్యాసాలు నాకు చదివి వినిపించేది. సత్యకీర్తిగారితో పరిచయం కావడానికిపూర్వం రెండు సినీమాకంపెనీలతో మాకు బెడిసింది.

హ్మ్—ఆదర్శమాత ! పాపం—మీ అమ్మ సినీమాతార కావల్సిన యోగ్యత తప్పిపోవడంతో ఈ అవస్థ నీకుపట్టింది. మావాడు తీస్తున్న ఫిలిం పేరేమిటి ?

తటి—అది నాకుమాత్రమేం తెలుసు ? సత్యకీర్తిగారికి సినీమావాళ్ళకి కావల్సిన లక్షణాలన్నీ వున్నాయి. ఒక్కటీ నిజంచెప్పరు. అంతా కళ్ళల్లో ఖారమే, ఎలక్షన్ మీటింగ్‌లో పాటపాడించేందుకు నన్నిక్కడికి తీసుకొచ్చారనే సంగతి, మీ నాన్నగారడిగేదాకా నాకు తెలీనే తెలీదు.

2

మాణిక్యాలరావుగారి యిల్లు, లోపలిభాగం, మూడురోజుల తర్వాత, ఉదయం పదిగంటలవేళ, గోడ గడియారం టైము చూపుతూవుంటుంది. తివాసీమీద సీమం తినీ, తటిల్లతా కూచుని వుంటారు. కుర్చీలులేవు—గోడలికి పటాలులేవు.

సీమం—వెంకుపంతు లేచున్నాడో విన్నావా! వాళ్ళు సినీమాతార్ని తెప్పించారు; మనం డ్యాన్సు పెట్టించాలి—అని రాద్ధాంతం చేశాడట.

లతి—నేనూ ఒక సినీమాస్టార్నే! ప్రస్తుతం మనబతుకే ఒక సినీమా అయిపోయింది. ఇవ్వాళటి కష్టాడే నాలుగు రోజులు. ఇద్దరూ పరారై పోయారు. మళ్ళీ సిగ్గూ భిడియం లేకుండా నవ్వుకుంటూ ఎలా పాదం పెడతారో! బాబోయ్-తలుచుకుంటే వొళ్ళు జలదరిస్తుంది.

సీమం—చిన్నన్నకి నిరుడు వేసంగిలో చక్కటి పెళ్ళి సంబంధం వచ్చింది. పిలిచి పిల్ల నిస్తామంటే వొద్దన్నాడు. తనజీవితం కళకే అంకితమట.

లతి—ఇంటిదగ్గిరకూడా యిలాంటి పైత్యపుఖబుర్లు చెబుతూ వుంటాడా?

సీమం—వినేవాళ్ళుంటే చెప్పడానికేం, లతా! ప్రతి మొగాడూ తనో రాజకుమారుణ్ణి అనీ, ఎవరో గంధర్వకన్య తనని వలచి ఎత్తుకుపోయి పువ్వులలో పెట్టి, అగరుధూపం వేసి, హారతియిస్తూ పూజిస్తుందనీ అనుకుంటూవుంటాడు. చిట్ట చివరికి ఆ అమ్మాయికి సంవత్సరానికో నాలుగు మంచి చీరెలు కొనడానికి కళ్ళు తేలేస్తాడు. ప్రపంచంలో సగటు మొగాడు పశువు—తుంటరి.

లతి—Except మీ అన్నయ్యలూ, నీ కాబోయే భర్తా.

సీమం—పెద్దన్న తీరు వేరు. చిన్నన్నా బావా సంగతి చెప్పాలి? ఇద్దరూ తోడుదొంగలు. బావ చిన్నన్నకి పురెక్కిస్తాడు. చిన్నన్న టపాకాయలా పేల్తాడు.

తటి—మీ పెద్దన్న మతాబాలా వెలుగుతాడు కదూ!

సీమం—అది నీకు తెలియాలి. ఈ నాలుగురోజుల్నుంచీ ఆయనకేం తక్కువవుతుందోనని మహాశ్రద్ధగా కనుక్కుంటున్నావుం.

తటి—మా అమ్మ నాగురించి ఏమనుకుంటుందో! సత్యకీర్తి, మీ బావా అమ్మ చెవుల్లో అపవాదులు నూరిపోస్తూ వుంటారు. ఏక్షణానైనా దూకవచ్చు ఆవిడ యిక్కడికి. ఎంచేతనో నాకు మా అమ్మ అంటే ప్రేమ లేదు.

సీమం—నీ హృదయానికి విశాలమైన ప్రేమ కావాలి.

తటి—అనగా?

సీమం—లతా, ఎక్కడిదాని వెక్కడికి వచ్చిపడ్డావ్? నువ్వూ నిజంగా అదృష్టవంతురాలివి.

తటి—ఏమదృష్టం? జరిగిన సంగతులు తలుచుకుంటే సిగ్గుగా వుంది.

(తెరలోంచి) ఏమండోయ్.

సీమం—ఎవరు? చెయ్యూరుకోలేదు.

(తెరలోంచి) ఏమండోయ్.

సీమం—చెయ్యూరుకోలేదూ—పనిమీదవున్నాను.

(తెరలోంచి కటువుగా) ఏమమ్మోయ్.

సీమం—వెంకమ్మా, దాన్ని గెంటి తలుపెయ్యి.

హఠావిడిగా ప్రవేశిస్తుంది అరుంధతి. వయసు 47. ఆమెకి భర్తలేదని ఎవరూ అనుకోలేరు. పొట్టి—లావు, చెవులకి రవ్వల దుద్దులు, వెంగుళూరు పట్టుచీరె కట్టుకుంటుంది.

అరుం—ఏ మహాయిత్యమమ్మా, తలుపేయిస్తావ్— రత్నంలాంటి నా కూతుర్ని యింట్లో దాచుకొని. (తటిల్లతా, సీమంతినీ బెదిరిన లేళ్ళలా దిక్కులుచూస్తూ నుంచుంటారు) కులం తక్కువవాళ్ళ మనుకున్నావా? తలుపేయిస్తుందట. వేయిస్తుంది—చూస్తాగా.

సీమం—(ధైర్యం తెచ్చుకొని ఓ మీరా—ఎవరో అనుకున్నాను. రండి—లోపలికిరండి. తెలియక చేసినవి తప్పులు కావు. ఎవరో అనుకుని తొందరపడ్డాను. ఏమీ అనుకోకండేం!

తటి—ఎలావచ్చావే, అమ్మా!

అరుం—ఎలాగా—కాళ్ళతోటి. మీనాన్న పదహారు కాసుల చంద్రహారం అమ్మేశాడుగాని కాళ్ళు నరికెయ్యలేదుగా?

తటి—మరో చంద్రహారం చేయించి కాళ్ళు విరగ్గొట్టినా నీకు అభ్యంతరం వుండేదికాదు. అంతేనామ్మా?

సీమం—లతా, అదేమిటంత వెళసరంగా మాట్లాడుతావ్?

తటి—మీ యింట్లో గడిపిన ఈ మూడు రాత్రిళ్ళలోనూ నాలోకం మారిపోయింది.

అరుం—పెళ్ళి కాకుండానే మూడురాత్రిళ్ళూ నా అప్పుడే! యింకేం...

సీమం—తమాయించుకోండి, అత్తయ్యా, యిలా తివాసీ మీాద కూచోండి.

అరుం—నేను నీకు అత్తయ్యనెలా అవుతానే!

సీమం—ఏదో పెద్దవారుగదా అని ఆవరసని పిలిచాను. ఇది మాపుట్టిల్లు. మీరు బయటనించి వచ్చారు గనుక అత్తయ్య అయారు.

అరుం—మాటలు నేర్చావుగాని, ఈసాగదీసుకోవడాలు కట్టిపెట్టు. అమ్మాయ్ తటిల్లతా, పద, మనింటికిపద.

తటి—మామయ్యగారు వూరునించి వచ్చేదాకా అటు సూర్యుడిటు పొడిచినా యిక్కడనుంచి కదలను.

అరుం—మామయ్య యెవడే?

తటి—యెవడే అంటావూ! మర్యాదయిచ్చి పుచ్చుకోవాలి, ఆ సత్యకీర్తిని యిటు పట్టుకురా.

అరుం—వీధిలో నుంచున్నాడు. లోపలికి రాడట. నిన్నే రమ్మంటున్నాడు.

తటి—నన్ను అతను రమ్మనడం, నేను రావడం—అది కృతయుగంనాటిమాట. వాళ్ళ బావెక్కడ?

అరుం—అతనూ వీధిలోనే వున్నాడు.

తటి—సీమంతినీ! యిద్దరూ వాకిటవున్నారటోయ్!

సీమం—నాన్న వచ్చినతర్వాత స్నానం చేయించి లోపలికి పట్టుకొద్దాం.

అరుం— అమ్మాయ్—పద పద. జట్కా సందుచివర వుంది.

సీమం—నూతిదగ్గిర కెళ్ళి కాళ్లుకడుక్కురండి. భోజనం అయినతర్వాత చర్చలు స్తిమితంగా సాగిద్దురుగాని. ఇంతలో నాన్నకూడా వస్తారు.

అరుం—ఈ యింట్లో విస్తరెయ్యడమూ—నా కడుపుడకా!

సీమం—సలక్షణంగా సమస్తం జరగనున్నాయి. మాటలే మిగులు.

వాసు—(స్టేజీలోకి తొంగిచూస్తూ) యేమండీ అరుంధతి గారూ...

సీమం—ఏయ్ బావా—ఎందు కొచ్చావ్ లోపలికి? నిన్నూ చిన్నన్ననీ లోపలికి రానివ్వద్దన్నాడు నాన్న; వస్తే గెంటించమన్నాడు. గౌరవంగా వెడతావా, వెంకణ్ణి కేకెయ్యమన్నావా?

వాసు—కేకెయ్.

సీమం—వెంకడూ... వెంకూ...ఓరి వెధవా—యెక్కడ చచ్చావురా!...(వాసు మొహంలోకిచూసి) మన తెలివికి తోడు యిదో నాటకంకూడానా?...పెద్దన్నయ్యా?

వాసు—ఉన్నా దేమిటి యింకా వ్రాళ్ళు. మా ప్రాణా లకి శనిలా పోగయ్యాడే! (గబుక్కున లోపలికి తప్పు కుంటాడు.)

రెండో వేపునుంచి హృదయానందం ప్రవేశిస్తాడు. కుప్పెళ్ళ రంగు లాల్చీ జేబులో విధిగా వుంటుంది.

హృ—ఎందుకమ్మా పిలిచావ్?

సీమం—బంధువు లొచ్చారు మనింటికి. తెలీకుంలా యెవరో! (హృదయానందం తటిల్లత మొహంలోకి చూస్తాడు) ఊ...అవును ఆవిడే తటిల్లత తల్లి.

హృ—అలా నుంచోబెట్టారేమిటి ఆవిడని! రండి—లోపలికి వెళ్దాం. (మంత్ర గాడిని అనుసరించినట్లు కిమ్మన కుండా అరుంధతి హృదయానందం వెంట వెళుతుంది)

సీమం—చూశావా, అన్నయ్య ముఖారవింద మట్లాటిది, ఇంక మళ్ళీ పెదవి యెత్తదు—నాకు తెలుసు. పెద్దన్నయ్య యిట్టే కనిపెట్టేస్తాడు మనసులో మర్మం.

తటి—అదుగో—మీ బావా, సత్యకీర్తి వస్తున్నారు. నాకు భయమేస్తోంది, బాబూ. ఎలా తప్పించుకుపోడం? వాళ్ళు దారి అడ్డగించేటట్టు వున్నారు.

హృదయానందం, అరుంధతి వెళ్ళినవేపునించే ప్రవేశిస్తారు వాసు సత్యకీర్తి.

సీమం—ఆగండక్కడ. ఒక్క అడుగు ముందుకి వేశారా మర్యాద దక్కదు. కోపంవస్తే నేను మంచిదాన్ని కాదు.

సత్యా—నువ్వెవరు నన్ను శాసించడానికి?

సీతం—అమ్మ చచ్చిపోతూ యిల్లు నాచేతిలో పెట్టింది. అప్పట్నుంచీ నాన్ననీ యింటినీ సాదుకువస్తున్నాను. ఈ యింటి పెత్తనం నాది. ఈ యిల్లు నాది కాక ఎవరి దను కున్నావ్?

సత్య—తొండ ముదిరి ఊసరవిల్లి అయిందే, బావా! అందుకే ఆడవాళ్ళకి స్వాతంత్ర్యం కూడదంటారు.

వాసు—స్త్రీ బాల్యంలో తండ్రివల్ల, వయసులో భర్త వల్ల, వృద్ధాప్యంలో కుమారునివల్ల పోషింపబడటం ఆర్య ధర్మం.

సత్య—తాత్పర్యం కాదోయ్—శ్లోక మొక టేడ్చింది. అది మన పిక్చరులో పెట్టాలి.

సీతం—బావా, మీరు చూడటానికీ ముట్టుకోడానికీ అసహ్యంతోపించే గొంగళి పురుగులు — వానపాములు. తాచు పగపడుతుంది. మనం పగబట్టి చంపుతాం. మానవ హృదయంలోని నైచ్యం మీ మొహాన కారుతోంది. కళా సేవకై పట్నవాసపు మురికివీధుల్లోకి పొండి. గ్రామసీమల్లోని కుటుంబ సౌభాగ్యంలో మీకు స్థానం లేదు. ఎవరా గుమ్మంలో? గవరయ్యా! వాళ్ళు యింటిపైబడి అల్లరి పెడుతున్నారు. కడుపు చించుకుంటే కాళ్ళమీద పడు తుంది, గవరయ్యా.

చెప్పుడిగా ఆయాసపడుతూ గవరయ్య ప్రవేశిస్తాడు.

గవ—పెదతారమ్మా—పెదతారు. అయ్యాలు వేంచేశా రని విని యిటు వచ్చాను. మాణిక్యాలరావు మెత్తటివాడు కనక వాళ్ళాటలు సాగుతున్నాయి. బడితె పుచ్చుకుంటే... ఏమయ్యోయ్ సత్యకీర్తయ్యా—భలే పేరెట్టుకున్నావుగాని, నాకు సూటిగా చెప్పు. ఇన్నివేలూ పట్టుకెళ్ళి వారం తిరగ కుండా ఈవూరి పొలిమేరలో ఎందుకు కాలెట్టావ్? ఎంగిలి కూడు ఎలాగా ఏడ్చావ్! ఆ డబ్బుతో రెండు నెలలపాటు ఇటు తొంగిచూడకూడదనే బుద్ధికూడా లేదాయెను. ఇంకా ఎలక్షను లవలేదుగదా మళ్ళీ అల్లరిచేదామనేగా వచ్చావ్? నువ్వు మనిషివా దున్నపోతువా, నాయనా! అసలు మీ బావనిపట్టుకు నాలుగు చితకమోదాలి.

సీమం—ఏంజరిగిందేమిటి, గవరయ్యా?

గవ—ఏంజరగడమేమిటి, బుల్లీ! వెంకుపంతులికి ఆరు వేలకి ప్రామిసరీనోటు రాసియిచ్చాడు.

సీమం—అమ్మో! అమ్మో! ఆరువేలే! పెద్ద న్నయ్యా...

గవ—ఏదో చిన్నతనంకొద్దీ చేశాడనుకుంటే ఆగడం మరీ ఎక్కువై పోతోంది. వెంకుపంతులికి నామీ దిప్పుడు పీకెలదాకా వుంది. వందరూపాయి లిస్తాను—సాక్షిసంతకం పెట్టమన్నాడు. 'ససేమిరా' అన్నా. పూజారి భద్రయ్యా నూటయ్యాభై పుచ్చుకుని సంతకం పెట్టాడు. ఈ అయ్యాలకి

సరిగ్గా ముట్టాయో లేదో ఆరువేలకి నోటురాసిచ్చారు. అదిగో జట్కా చప్పుడవుతోంది. మాణిక్యాలరావుగారే అయివుంటారు.

సత్య—గవరయ్యా, యివి కోడిపందాలు కావు. నీ వుడత వూపులకి చింత కాయలు రాలవు.

మాణిక్యాలరావు ప్రవేశం, మాణిక్యాలరావుకెప్పుడు కోటు, జరీకండువా, గొలుసూ, చేతికర్రా వుంటాయి.

మాణి—ఏమిటిగొడవ ? చిన్నబ్బాయ్, వాసూ—మీరింట్లో కెందుకొచ్చారు ? ఎందుకు రానిచ్చావమ్మాయ్ ?

సీమం—గవరయ్యనడుగు కథ.

మాణి—ఏమిటి ?

గవ—అయ్యలు ప్రబుద్ధులయారు. నాలుగురోజులక్రితం వెంకుపంతులు దగ్గిర ఆరువేలు ప్రామిసరీనోటుమీద పుచ్చుకుని...

మాణి—ఆరువేలే ! ఎన్నాళ్ళు కూడబెడితే అవుతుంది ? నిజమా సత్యకీర్తి ?

సత్య—అవును. నాకు ఆస్తి లేదూ ?

మాణి—ఏమిటీ ?

సత్య—నా భాగం.

మాణి—పట్నం కోర్టులో దావావెయ్యి గవరయ్యా ! వేళకి ఆదుకున్నావ్. వీళ్ళిద్దరినీ బండి ఎక్కించి పొలిమేర దాకా పంపించారా, అప్రయోజకులు—వాజమ్మలు. మీ మొహాలకి సిగ్గులేదూ.

సీమం—నాన్నా, అరుంధతిగారు, తటిల్లత తల్లి వచ్చారు. మేడమీద పెద్దన్నయ్యతో మాట్లాడుతున్నారు.

మాణి— బావుంది. ఆమె రాక కూడా ఒకందుకు మంచిదే అయింది. తటిల్లతకి ఏమైనా సంశయాలుంటే తల్లినడుగుతుంది. గవరయ్యా, ఈ ఎలక్షన్ పోటీలోనుంచి నేను విరమించడమే కాకుండా, మన నియోజకవర్గంలో సంస్కృతీ, ప్రగతీ పార్టీలు ఏకమై నవజీవనపార్టీగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తానీ సాయింత్రమే! అమ్మాయిలూ, మీరు లోపలికి వెళ్ళండి. (సీమంతినీ, తటిల్లతా లోపలికి వెళ్ళేందుకు సత్యకీర్తీ వాసూ దారిస్తారు) గవరయ్యా, ఈ రాత్రి మెయిల్ కే నేనూ పెద్దబ్బాయితో షోలాపూర్ వెళ్తాను. ఏమిటో— వాళ్ళిద్దరూ చూసుకున్న వేళ. ఇద్దరి మనసులూ కలిశాయి. అంతకంటె మనకి కావల్సిందేమిటి చెప్పు. ఇల్లూ వాకిలీ కాస్త కనిపెట్టి చూస్తూవుండు, నేనువచ్చేదాకా.

గవ—మీరు చెప్పాలా ఆ విషయం? పెద్దబ్బాయి అదృష్టవంతుడు. తటిల్లత భలేపిల్లలెండి. ఇద్దరూ చిలకా గోరొంకల్లావుంటారు. ఏమయితేనేం కుందన బొమ్మలాంటి కోడలు యింటిముందుకొచ్చి వాలింది. అమ్మాయికూడా యేదో మంచి సంబంధం వెతకండి.

మాణి—మనలో ఏముంది? ఆఘుడియ తోసుకురావాలి, ఏమి యెండలు—ఏమి యెండలు. మళ్ళీ కలుసుకుందాం. (లోపలికి వెళ్తాడు)

గవ—పదండి—బాబు పదండి.

వాసు—నువ్వు పోవోయ్—మహా చెప్పొచ్చావ్ !

గవ—అల్లరిపడకండి. ఈ గవరయ్య వాళ్ళొప్పడే మహా ద్భాగ్యమేమీ లేదు.

(తప్పుకుంటాడు)

వాసు—మనకివి చెడ్డరోజులు, 'నిరాశపడకే మనసా' Hope—let us live on hope.

సత్య—ఛట్ We live on two meals, three tiffins and a dozen coffees.

వాసు—ముందు మనం, కీర్తి అండ్ వాసూ లిమిటెడ్ చేదాం. ఆపైన ముష్టికి దేశంమీద విరుచుకుపడదాం. పేర్లు పోగు చెయ్యలేకపోం.

సత్య—ఓకె. కళోద్ధారణలో ప్రేమకి వ్యవధిలేదు. అకారణంగా తటిల్లత ప్రేమలో వుక్కిరిబిక్కిరై బోర్లగిల పడ్డాను. పిట్టని మనంకొట్టాం; తన్నుకుపోయింది మరొకరు. దేవుడు లేడూ, సత్యం జయించదూ—దేవుడు లేడూ ?

వాసు—కలడందురు దీనులయెడ
కలడందురు పరమయోగి గణములపాలన్
కలడందు రన్నిదెసలను
కలడు కలండనెడు వాడు కలడో లేడో !

అనూ మార్గం

[ఏకాంకిక]

ఆకుపచ్చరంగు పేముసోఫా. దానికి ఎడంవైపుగా ఆనుకునివున్న పేముస్టూలు మీద, అప్పుడే చెట్టునుంచి కోసుకువచ్చిన గులాబీగుత్తి, సోఫాలో విశ్వాస్ (వయసు: యిరవై ముప్ఫయి మధ్య) రాజేన్‌బాబు India Divided పేజీలు తిరగేస్తూ మధ్య మధ్య...............

ఎదురుగా పరచిన తివాసీ పై కూచుని ప్రయాణరాట్నం మీద నూలు వడుకుతున్న అనూరాధ (వయసు: ఉచితంగా యిరవై) అవస్థని క్రీగంట పరిశీలిస్తూ వుంటాడు. రాధ రాట్నాన్ని ఒక కాలితో అదిమిపెట్టి, ఎడం చేత్తో చక్రం రెండు చుట్లు తిప్పేటప్పటికి, రాట్నం పక్కకి వొరిగిపోవటమో, దారం పుటుక్కున తెగడమో జరుగుతోంది. అతని పరిహాసమూ, ఈమె మందహాసమూ గాలిలో కల్పిస్తున్న చైతన్యాన్ని, కుడిమూలని వున్న బుద్ధవిగ్రహం నిర్వికారతతో గమనిస్తోంది.

వి—మీదటికి నేనింక బట్టలు కొనుక్కోనక్కర్లేదనుకుంటాను.

అ—ఛా. నీకా ఈ ముతక గుడ్డలు! ఆఖరికి నౌకరీ కుర్రాడికి కూడా ఆ నీలంగుడ్డ బావుంటుంది కాని యిది బావుండదు.

వి—మునుపంటే అన్నావు—యిప్పుడలా అనకూడదు-ఘట్టిగా!

అ—ఏం కొరత వేయిస్తారా, కొట్లో పెట్టిస్తారా? వ్యక్తి స్వాతంత్ర్యానికి విలువ ఛస్తే, స్వరాజ్యానికి అర్థం ఏమిటి?

వి—వ్యక్తిస్వాతంత్ర్యం అంటే నోటికొచ్చినట్లు వాగడం కాదు, అనూ.

అ—నేనేం పొరబాటు అన్నాను? నాకు ముతకగుడ్డలు లేవు. ఉన్నమాట చెప్పాను.

వి—ఖద్దరువల్ల దేశానికి ఆర్థికంగా...

అ—వొద్దు, వొద్దు. ఆ లెఖ్ఖలు చెప్పకు—నాకు భయమేస్తుంది. ఇండియాలో యిరవైమూడేళ్ళే బతుకు తారనీ, బేడా అర్ధణాకి మించి తినడం యింకోడి కడుపు కొట్టడమనీ నాకు చెప్పకు. ఎన్ని కేలరీల వేడి తినాలి నువ్వు రోజూ, వూరికే కూచునేవాడివి—కట్టెలు కొట్టేవాడివీ బట్టలు కుట్టేవాడివీ కావుగా!...ఏం లెక్కలు, విశ్వాస్, యివి!

వి—Mathematics is the only true science.

అ—ఆమాట నిజమే కావచ్చు; కాని ఈ అంకెలమోజు శతాబ్దపు గాలిలో వుంది. ప్రతివాడూ అంకెలతో మనల్ని మభ్యపెట్టాలని చూస్తాడు. సున్నాలని చూసి వుబ్బి తబ్బిబ్బవు తారే గాని సున్నాల వెనకవున్న పదార్థసత్తువని గమ నించరు మాట వరసకి—సూర్యుడు మనకి తొంభయి కోట్ల మైళ్ళ దూరంలో వున్నాడంటే హాయి. ఈ అంకెల నిర్ణయం విషయమై మేధావులు బుర్రలు బద్దలుగొట్టుకుంటారు, విశ్వాస్! తొంభయి మైళ్ళయితేనేం, తొమ్మిది కోట్ల మైళ్ళయితే నేం! మనిషి ప్రత్యక్ష సిద్ధాంతంతో ఋజువు చెయ్యలేనంత దూరం.

వి—నువ్వు a^2, b^2 కూరల మార్కెట్లో ఎందుకు వుపయోగపడదని అడుగుతున్నావు. మానవుడు జగత్ని తన కొలత ప్రకారం చూస్తాడు. నువ్వు చెప్పిన తొంభయి మైళ్ళకీ తొంభయికోట్ల మైళ్ళకీ మానవుడి గ్రాహ్యశక్తి ప్రకారంవున్న తేడా స్వల్పం. మతవాసనవున్న వేదాంతికీ—భూమిని అట్లాసన్నా ఆదిశేషువన్నా మోస్తూ వుండాలనే తత్వవేత్తకీ—తన తార్కికజ్ఞానసంపదకి ఆవల వున్న సమస్తం అనంతం. శాస్త్రజ్ఞుడు అలాకాదు—అంతాన్నీ అనంతాన్నీ పెనవేసే ద్వంద్వంలో ప్రపంచపరిణామంలోని పరమాణుశక్తి విలయ తాండవాన్ని మన కళ్ళముందు చూపిస్తాడు. సముద్రంలో జారిపోతానేమో అనేవాడు ఒకడు—సముద్రగర్భంలోనే బడబాగ్నితో పాటు సమస్త సంపదా వుందనేవాడు మరొకడు. ఎవర్ని ఎన్నుకుంటాం, అనూ! ఆటంబాంబ్ నిర్మాణంలో వున్న చిదంబర రహస్యం $e=mE^2$ అనే సిద్ధాంతనిరూపణట. అంటే నీకూ నాకూ ఏం తెలుస్తుంది—ఐన్స్టీన్ లాటి వాడికి మినహా!

అ—ఎన్నాళ్ళనుంచి వింటున్నా ఎప్పటి కప్పుడు నీ మాటలు—సూర్యోదయంలోని నిత్యశోభలా, శశికాంతి లోని కొత్తదనంలా, దప్పికవేళ దాహంలా, గ్రీష్మంలో చెట్టు నీడలా......

లేచి విశ్వాస్వైపు రాబోతూ వుండగా పల్లెవాటు ఇద్దరు శాలువాతో దేవముని ప్రవేశం. దేవముని నఖశిఖపర్యంతం కవి, కవితా లక్షణాలు వేషభాషల్లోనే గాక

వి—కవీశ్వరుల కళ్ళకా?

దే—కాదండీ—ప్రజలు తెలివిమీరారు.

అ—మాటల్లో—కార్యాచరణలో కాదు.

దే—ముందు మాట. ఆపైన భావన. తర్వాత దాన్ని కార్యరూపంలో.

వి—అయితే మీ కవిత్వంలో భావన ముందా, మాట ముందా?

దే—మాట.

అ—అదేమిటండోయ్ ! (చిలిపిగా నవ్వుతుంది)

దే—కొన్ని మాటలు అల్లి, మాటల మేళవింపులో భావన రగులుస్తాం. ఆ భావోద్దీపన ప్రజాహృదయంలో కదం తొక్కుతుంది.

వి—మునీ, పొరబడుతున్నారు. మీ భావతీక్షణతకి మాటలు సమిధల్లాంటివి. అసలైన అగ్ని మీ భావనాపటిమలో వుంది.

దే—అవును—అలాగే, అలాగే.

అ—ఎలాగే—ఎలాగే !

దే—ఆయన చెప్పారే—అలాగే...రాధమ్మతల్లీ, మీ కల్యాణ ఘడియకోసం వేచివున్న ఆప్తులలో నేను ఒకడిని. గడిచిన వసంతం రాదు. రాత్రి పరిమళం వేకువతో నశిస్తుంది. మామిడిపూతతోనే కోయిలా, మకరందంతోనే తుమ్మెదా జీవిత ప్రాంగణం చుట్టూ తిరుగుతున్నాయి.—

వి—కవీశ్వరుల కళ్ళకా?

దే—కాదండీ—ప్రజలు తెలివిమీరారు.

అ—మాటల్లో—కార్యాచరణలో కాదు.

దే—ముందు మాట. ఆపైన భావన. తర్వాత దాన్ని కార్యరూపంలో.

వి—అయితే మీ కవిత్వంలో భావన ముందా, మాట ముందా?

దే—మాట.

అ—అదేమిటండోయ్ ! (చిలిపిగా నవ్వుతుంది)

దే—కొన్ని మాటలు అల్లి, మాటల మేళవింపులో భావన రగులుస్తాం. ఆ భావోద్దీపన ప్రజాహృదయంలో కదం తొక్కుతుంది.

వి—మునీ, పొరబడుతున్నారు. మీ భావతీక్షణతకి మాటలు సమిధల్లాంటివి. అసలైన అగ్ని మీ భావనాపటిమలో వుంది.

దే—అవును—అలాగే, అలాగే.

అ—ఎలాగే—ఎలాగే !

దే—ఆయన చెప్పారే—అలాగే...రాధమ్మతల్లీ, మీ కల్యాణ ఘడియకోసం వేచివున్న ఆప్తులలో నేను ఒకడిని. గడిచిన వసంతం రాదు. రాత్రి పరిమళం వేకువతో నశిస్తుంది. మామిడిపూతతోనే కోయిలా, మకరందంతోనే తుమ్మెదా జీవిత ప్రాంగణం చుట్టూ తిరుగుతున్నాయి.—

అ—ఎవరయినా పెళ్ళికొడుకుని చూడండి—నచ్చితే చేసుకుంటాను. పోనీ మీరు చేసుకోకూడదూ ?

దే—నేనా, నేనా! నా సంపాదన అంతా కలిపితే మీకు రెండు చీరెలు రావు. వేళాకోళం ఎందుకు గాని

అమ్మా—ఆలస్యం దేనికి. మేమందరం సంతోషించే వాళ్ళమేగా! ఆ—(విశ్వాస్ వైపు చూపిస్తూ) ఏదో ఒక్కసారి టీపార్టీ చేసెయ్యండి.

అ—ఘోరం. అతన్నా ? ఇంట్లోంచి పొమ్మంటూ డిప్పాడు.

వి—అంత చెడ్డగా మాట్లాడకు, అనూ.

దే—ఆయన నెప్పుడూ అలా అనరు. మీరంటే ఆయన కిష్టమే!—నాకు తెలుసుగా!

అ—చెప్పారా ?

దే—రామ రామ.

'జైహింద్', 'జైహింద్' అంటూ నేతాజీ ఫొటోవున్న త్రివర్ణ పతాకం దబ్బాతో వాలంటీరు ప్రవేశం. చందా తీసుకు వచ్చేందుకు అనూరాధ లోపలికి వెళ్తుంది.

దే—ఈ రాట్నం ఎప్పట్నుంచి ?

వి—మూడురోజుల క్రితం సుమతీ ఈవిడా ఎగ్జిబిషన్‌కి పోయారు. అక్కడ వాళ్ళకి తెలిసినవాళ్ళందరూ రాట్నాలు కొంటూవుంటే, వీళ్ళూ రెండు పోర్టబుల్ సరుకులు పట్టుకొచ్చారు.

అ—ఎవరయినా పెళ్ళికొడుకుని చూడండి—నచ్చితే చేసుకుంటాను. పోనీ మీరు చేసుకోకూడదూ ?

దే—నేనా, నేనా ! నా సంపాదన అంతా కలిపితే మీకు రెండు చీరెలు రావు. వేళాకోళం ఎందుకు గాని

అమ్మా—ఆలస్యం దేనికి. మేమంతరం సంతోషించే వాళ్ళమేగా ! ఆ—(విశ్వాస్ వైపు చూపిస్తూ) ఏదో ఒక్కసారి టీపార్టీ చేసెయ్యండి.

అ—ఘోరం. అతన్నా ? ఇంట్లోంచి పొమ్మంటా డిప్పుడు.

వి—అంత పెద్దగా మాట్లాడకు, అనూ.

దే—ఆయ నెప్పుడూ అలా అనరు. మీరంటే ఆయన కిష్టమే !—నాకు తెలుసుగా !

అ—చెప్పారా ?

దే—రామ రామ.

'జైహింద్', 'జైహింద్' అంటూ నేతాజీ ఫొటోవున్న త్రివర్ణ పతాకం దబ్బాతో వాలంటీరు ప్రవేశం. చందా తీసుకు వచ్చేందుకు అనూరాధ లోపలికి వెళ్తుంది.

దే—ఈ రాట్నం ఎప్పట్నుంచి ?

వి—మూడురోజుల క్రితం సుమతీ ఈవిడా ఎగ్జిబిషన్‌కి పోయారు. అక్కడ వాళ్ళకి తెలిసినవాళ్ళందరూ రాట్నాలు కొంటూవుంటే, వీళ్ళూ రెండు పోర్టబుల్ సరుకులు పట్టుకొచ్చారు.

అ—బతికి వున్నాడా?

దే—(విశ్వాస్‌ని కళ్ళతో పలకరిస్తూ) నేను నమ్మను.

అ—ఏమిటి?

దే—(తెప్పరిల్లి) చచ్చిపోయాడని.

విశ్వాస్ నిశ్చింతగా మళ్ళీ పుస్తకంలో తలదూరుస్తాడు.

అ—మీరు జైలుకి వెళ్ళారా, కవిగారూ!

దే—ఆ—వెళ్లాను, ముప్ఫయిల్లో. బయటకి వచ్చిన తర్వాత ఒక ఏడాది కాయిలా పడ్డాను. ఇక చచ్చినా పోయేది లేదు. జైళ్ళుపట్టక తెల్లదొరలు మనకి స్వారాజ్యం యిస్తారనే మిడిమిడి జ్ఞానంతో పొలోమంటూ పోయాం. అర్థణాకి బుట్టెడు వుప్పు వస్తూవుంటే, మనం చేసుకోడమేమిటిరా అని మా మామ్మ అంటున్నా వినక, కాసిని వుప్పు నీళ్ళు రాగికాగులో పోసి, నడివీధిలో రాళ్ళపొయ్యి మీద పెట్టాను. పుల్లలు సరిగా మండటంలేదు. వీధినిండ వింత చూడ్డానికి మనుషులు పోగయ్యారు. ఇంకా పోలీసువాళ్ళు రాలేదేమా అని యిటూ అటూ అభిమన్యుడిలా పచార్లు చేస్తూ వుండగా, మా పేట సబిన్‌స్పెక్టరు వచ్చి నన్ను పట్టుకు పోయాడు.

అ—ఇంకెప్పుడూ వెళ్ళరూ?

దే—ఇంకా ఎందుకు! మన వంతు అయిపోయింది. మాట తప్పిస్తున్నారు. ముహూర్తం......

అ—పెళ్ళికొడుకు?

అ—బతికి వున్నాడా?

దే—(విశ్వాస్‌ని కళ్ళతో పలకరిస్తూ) నేను నమ్మను.

అ—ఏమిటి?

దే—(తెప్పరిల్లి) చచ్చిపోయాడని.

విశ్వాస్ నిశ్చింతగా మళ్ళీ పుస్తకంలో తలదూరుస్తాడు.

అ—మీరు జైలుకి వెళ్ళారా, కవిగారూ!

దే—ఆ—వెళ్లాను, ముప్ఫయిల్లో. బయటకి వచ్చిన తర్వాత ఒక ఏడాది కాయిలా పడ్డాను. ఇక చచ్చినా పోయేదిలేదు. జైళ్ళుపట్టక తెల్లదొరలు మనకి స్వరాజ్యం యిస్తారనే మిడిమిడి జ్ఞానంతో పాలోమంటూ పోయాం. అర్ధరాత్రికి బుట్టెడు వుప్పు వస్తూవుంటే, మనం చేసుకోడమేమిటిరా అని మా మామ్మ అంటున్నా వినక, కాసిని వుప్పునీళ్ళు రాగికాగులో పోసి, నడివీధిలో రాళ్ళపొయ్యి మీద పెట్టాను. పుల్లలు సరిగా మండటంలేదు. వీధినిండ వింత చూడ్డానికి మనుషులు పోగయారు. ఇంకా పోలీసువాళ్ళు రాలేదేమా అని యిటూ అటూ అభిమన్యుడిలా పచార్లు చేస్తూ వుండగా, మా పేట సబిన్‌స్పెక్టరు వచ్చి నన్ను పట్టుకు పోయాడు.

అ—ఇంకెప్పుడూ వెళ్ళరూ?

దే—ఇంకా ఎందుకు! మన వంతు అయిపోయింది. మాట తప్పిస్తున్నారు. ముహూర్తం......

అ—పెళ్ళికొడుకు?

అ—నేను విశ్వాస్‌ని ప్రేమిస్తున్నానండి.

దే—శుభం.

అ—అంచేత పెళ్ళి చేసుకోను.

దే—అదేమిటి ?

అ—ప్రేమిస్తున్నాను కాబట్టి పెళ్ళి చేసుకోను..

విశ్వాస్ తపీమని పుస్తకం మూసేసి నగుమోముతో సోఫాలో నుంచి లేస్తూ గులాబీగుత్తి అందుకుంటాడు.

దేవముని 'దీని భావమేమి ?' అనే ముఖంపెట్టి బుద్ధవిగ్రహం వంక చూస్తూ వుండగా....

అనూరాధ చూపు విశ్వాస్ మీద నిలిపి, పైట మొహానికి అడ్డం పెట్టుకోగా....

(తెర)

అ—నేను విశ్వాస్‌ని ప్రేమిస్తున్నానండి.

దే—శుభం.

అ—అంచేత పెళ్ళిచేసుకోను.

దే—అదేమిటి ?

అ—ప్రేమిస్తున్నాను కాబట్టి పెళ్ళి చేసుకోను..

విశ్వాస్ తపీమని పుస్తకం మూసేసి నగుమోముతో సోఫాలో నుంచి లేస్తూ గులాబీగుత్తి అందుకుంటాడు.

దేవముని 'దీని భావమేమి ?' అనే ముఖంపెట్టి బుద్ధవిగ్రహం వంక చూస్తూ వుండగా....

అనూరాధ చూపు విశ్వాస్ మీద నిలిపి, పైట మొహానికి అడ్డం పెట్టుకోగా....

(తెర)

మనే యింట్లో వదిలిపెట్టి పోయేందుకు నాకు మనస్కరించదు. పోనీ—అమ్మాయ్ నువ్వు వెళ్ళవే!—అనదు. (సుబ్రహ్మణ్యం ముఖకవళిక పరీక్షిస్తుంది.) అంటే నే నెక్కడ నొచ్చుకుంటానో అని, పాపం — నా వెంట రావాలని వుంటుంది. కాని, పని తెమలదు. ఇలాగే మంచి పిక్చర్స్ అన్నీ మిస్ అవుతున్నాను.

వెం—కాలేజీలో వున్నన్నాళ్ళూ మాట్రన్ నిర్బంధనా; ఇక్కడ.........

సు—(తేలికగా) పిక్చర్ చూడనంతమాత్రాన మునిగి పోయిం దేమిటి లెండి?

వెం—ఆ—ఏమీ లేదు. కాస్త సత్కాలక్షేపం. మీ కెలా పొద్దుపోతోందో నాకు వింతగా వుంటుంది. చేతినిండా పనివుండే మొగాళ్ళు—మేమే ఒక్కొక్కనాడు మహా వెర్రిగా—కాలగమనం ఆగిపోయిందా అన్నట్లు వీధుల వెంట మతిపోయినట్టు తిరిగి, ఆరుసార్లు కాఫీ తాగి, అరడజను పాకెట్ల సిగరెట్లు తగలేస్తాం.

సు—ఆడవాళ్ళకి ఆమాదిరి పైత్య ప్రకోపం వుండదు. జేబులు గలగల్లాడుతాయి గనక మొగాళ్ళకే పిచ్చులూ వెర్రులూ ఎత్తుతాయి.

వెం—ఎంత చదువుకున్నా మన దేశంలో ఆడవాళ్ళు ఆడవాళ్ళే!

మనే యింట్లో వదిలిపెట్టి పోయేందుకు నాకు మనస్కరించదు. పోనీ—అమ్మాయ్ నువ్వు వెళ్ళవే!—అనదు. (సుబ్రహ్మణ్యం ముఖకవళిక పరీక్షిస్తుంది.) అంటే నే నెక్కడ నొచ్చుకుంటానో అని, పాపం — నా వెంట రావాలని వుంటుంది. కాని, పని తెమలదు. ఇలాగే మంచి పిక్చర్స్ అన్నీ మిస్ అవుతున్నాను.

వేం—కాలేజీలో వున్నన్నాళ్ళూ మాట్రన్ నిర్బంధనా; ఇక్కడ.........

సు—(తేలికగా) పిక్చర్ చూడనంతమాత్రాన మునిగి పోయిందేమిటి లెండి?

వెం—ఆ—ఏమీలేదు. కాస్త సత్కాలక్షేపం. మీ కెలా పొద్దుపోతోందో నాకు వింతగావుంటుంది. చేతినిండా పనివుండే మొగాళ్ళు—మేమే ఒక్కొక్కనాడు మహా వెర్రిగా—కాలగమనం ఆగిపోయిందా అన్నట్లు వీధులవెంట మతిపోయినట్లు తిరిగి, ఆరుసార్లు కాఫీతాగి, అరడజను పాకెట్ల సిగరెట్లు తగలేస్తాం.

సు—ఆడవాళ్ళకి ఆమాదిరి పైత్య ప్రకోపం వుండదు. జేబులు గలగల్లాడుతాయి గనక మొగాళ్ళకే పిచ్చులూ వెర్రులూ ఎత్తుతాయి.

వెం—ఎంత చదువుకున్నా మన దేశంలో ఆడవాళ్ళు ఆడవాళ్ళే!

(ఉద్రేకం ఈ షణ్మాత్రం కనపడ నివ్వకుండా)

సు—నాన్న వింటే......... ఆ అడగదలుచుకున్న దేదో అడగండి.

వెం—(ప్రాధేయపూర్వకంగా) మీరు నన్ను పెళ్ళి చేసుకోకూడదూ?

సు—నాన్న వింటే?

వెం—వినరులెండి. ఆయనతో మనవిచేసే వచ్చాను.

సు—(తెల్లబోయి) ఏర్పాటా ? ఇదంతా ఏర్పాటా? నాన్నకికూడా ఆఖరికి నేను బరువైపోయానా? యావజ్జీవం బ్రహ్మచారిణిగా వుండమన్న నాన్నకూడా ఒక కుట్రదారా? (కళ్ళు చెమ్మగిల్తాయి)

వెం—వారిమీద మీరు అకారణంగా అపోహ పడకండి. నేరమంతా నాదే! నాకోరిక తెలియ జెయ్యగా "అమ్మాయి నడగవోయ్—అమ్మాయి కిష్టమయితే నా అభ్యంతరమేమిటి?" అన్నారు.

సుమతి—(కొత్తబలంతో) మిమ్మల్ని నేనెందుకు పెళ్ళి చేసుకోవాలండీ?

నాయకుడికి కారణాలజాబితా స్ఫురణకి రాదు. అదీకాక ఆడది 'సిగ్గుపడటమో' "చేసుకోనని అనడమో?" "పెద్దవాళ్ళుండగా"—అని సాకు చెప్పడమో జరుగు తుంది. సుమతి సూటీగా వెంకటసుబ్రహ్మణ్యం అర్థాల్ని ఎదుర్కొంది.

వెం—(కాస్త తెప్పరిల్లి) మీరంటే నాకు యిష్టం.

సు—ఓ అలా అయితే—చాలా మందికి యిష్టం నేనంటే.

(ఉద్రేకం ఈ షణ్మాత్రం కనపడ నివ్వకుండా)

సు—నాన్నవింటే.........ఆ అడగదలుచుకున్న దేదో అడగండి.

వెం—(ప్రార్థేయపూర్వకంగా) మీారు నన్ను పెళ్ళి చేసుకోకూడదూ?

సు—నాన్న వింటే?

వెం—వినరులెండి. ఆయనతో మనవిచేసే వచ్చాను.

సు—(తెల్లబోయి) ఏర్పాటా ? ఇదంతా ఏర్పాటా? నాన్నకికూడా ఆఖరికి నేను బరువై పోయూనా? యావజ్జీవం బ్రహ్మచారిణిగా వుండమన్న నాన్నకూడా ఒక కుట్రదారా? (కళ్ళు చెమ్మగిల్లాయి)

వెం—వారిమీాద మీారు అకారణంగా అపోహ పడకండి. నేరమంతా నాదే! నాకోరిక తెలియ జెయ్యగా "అమ్మాయి నడగవోయ్—అమ్మాయి కిష్టమయితే నా అభ్యంతర మేమిటి?" అన్నారు.

సుమతి—(కొత్తబలంతో) మిమ్మల్ని నేనెందుకు పెళ్ళి చేసుకోవాలండీ?

నాయకుడికి కారణాలజాబితా స్ఫురణకి రాదు. అదీకాక ఆడది 'సిగ్గుపడటమో' "చేసుకోనని అనడమో?" "పెద్దవాళ్ళుండగా"—అని సాకు చెప్పడమో జరుగుతుంది. సుమతి సూటీగా వెంకటసుబ్రహ్మణ్యం అర్థాల్ని ఎదుర్కొంది.

వెం—(కాస్త తెప్పరిల్లి) మీారంటే నాకు యిష్టం.

సు—ఓ అలా అయితే—చాలా మందికి యిష్టం నేనంటే.

సు—మీ సామ్మెకి నేను అమ్ముడు పోతాననుకున్నారా?

వెం—అని అనుకుంటూ వా—బి. ఎ పాసయిన అమ్మాయి గురించి.

సు—మరయితే—మీ సొమ్ము మాట ఎందుకు ఎత్తారు?

వెం—మీ రెరుగున్న యువకులకీ నాకూవున్న తేడా అది ఒక్కటే మిగతా మంచి చెడ్డలు మీకే తెలుసు.

సు—మీరు నొట్టి వెర్రివారండీ! స్త్రీ హృదయం ధనాన్ని ఎప్పుడూ ఆశ్రయించదు.

వెం—అవును, అలాటి హితబోధలే పుస్తకాలు చెప్తాయి

సు—ఆశాజ్యోతిని ఆర్పెయ్యండి.

వెం—ఓ—దానికేం చాలాసార్లు ఆర్పేశాను. కాని మళ్ళీ ఎందుకో అది ప్రజ్వలిస్తూ వుంటుంది, ఏంచెయ్యను—అసహాయుణ్ణి.

సు—పాపం!

వెం—ఎందుకా వేళాకోళం?

సు—నేను ఎవర్నీ వేళాకోళం చేసి యెరుగను. ఉన్నది వున్నట్టుగా మొహంమీద అనేస్తాను.

వెం—అనెయ్యండి—ఆ అనేదేదో!

సు—మిమ్మల్ని నేను పెళ్ళిచేసుకోను. సుతరామూ చేసుకోను.

వెం—పోన్లెండి. కళ్ళు పెకవుల్ని వంచన చెయ్యడం గురించి వెనక చెప్పగా విన్నాను; ఈనాడు చూస్తున్నాను.

మీరు నన్ను పెళ్ళి చేసుకోకపోవడానికి కారణం—మీ రడిగినట్లే ఈ దీనుడు అడగవచ్చా ?

సు—నాకు యిష్టంలేదు మీరంటే.

వెం—నేనంటేనా—పెళ్ళంటేనా ?

సు—(తీవ్రంగా చూస్తూ) మీరంటేనే ?

వెం—ఫలానా అని ఏమయినా కారణం చెప్పగలరా ?

సు—వెంకట సుబ్రహ్మణ్యం అనే పేరువింటే నాకు పరమ అసహ్యం—(నాయకుడు పళ్ళు బిట్టగరిచి ఓర్చుకుంటాడు) అందులో 'వెంకట' వినగానే తేళ్ళూ జెర్రులూ పాకినట్లనిపిస్తుంది. అలాంటి దిక్కుమాలిన పేరుగల మనిషిని నా పీకె కోసేస్తే చేసుకుంటానా ?

వెం—వద్దు—వద్దు. ఎంతమాత్రం వద్దు. చూడండి—నేను బ్లాక్ మార్కెట్ మనిషి సుపుత్రుణ్ణి. నేనయితే గుర్రపు పందాలలో తగలేస్తానుగాని రావలసిన చోట ఒక్క రాగిడమ్మిడీ కూడా వదలడానికి—ఈ మనసు వుంది చూశారూ—మా నాన్న నుంచి సంక్రమించిన పాపిష్టి సొమ్ముతాలూకు మనసు—అది ఎంతమాత్రం అంగీకరించదు. ఎల్లుండి మీ నాన్నగారి యిల్లూ పొలమూ వేలాం అయిపోతాయి; మా గుమాస్తా తొందర పెడుతున్నా, యిన్నాళ్ళూ మీమీద వుండే మమకారం కొద్దీ నేనే ఆపించాను.

సు—అదేమిటి ? మా నాన్నగారు మీ కెప్పుడు తనఖా రాశారండీ ఈ ఆస్తి అంతా ?

వెం—నాకు కాదు, మా నాన్నకి. ఏడేళ్ళ క్రితం. అప్పటికి మీ అమ్మగారు బతికే వున్నా రనుకుంటాను.

సు—ఏమండీ, మీరింత చదువుకున్నవారుకదా, నన్ను యిలాటి యిరుకున పెట్టి పెళ్ళాడమనడం ధర్మమా!

సుమతికి ఈ అప్పువిషయం తెలియదా, తెలిసే తెలియనట్లు నటిస్తోందా అని సుబ్రహ్మణ్యం యిబ్బంది పడతాడు.

వెం—ఇరు కేముంది?

సు—కాక! ఇటు నాన్న—అటు ప్రేమ.

వెం—తక్కెటలో పెట్టి తూచండి (ఏదో గ్రహించినవాడిలా) ప్రేమా? అదేమిటి?

సు—(మాట్లాడటం యిష్టంలేనట్టుగా మొహంపెట్టి) ఎందుకులెండి వృథాలాపాలు? (ఆలోచించేసినట్లు మొహం పెట్టి) మా నాన్నకోసం మిమ్మల్ని పెళ్ళాడుతాను.

వెం—'ప్రేమ' అన్నారు. ఆసంగ తేమిటో చెప్పరూ?

సు—చెప్పను. ఇంక అది అప్రస్తుతం. ఆ పాత పుస్తకం మూసేసి ఈ కొత్తది తెరుస్తున్నాను.

వెం—మీరు నిజం నాతో చెప్పరూ?

సు—నిజమయినా సరే—బాధాకారణ మైనప్పుడు దాచ మన్నారు—పెద్దలు.

వెం—నాకు సంబంధించని దయితే నాకు అనవసరం. కాని 'ప్రేమ' అన్నారు గనక పదే పదే అడుగుతున్నాను. మీరు ఎవర్నయినా ప్రేమించారా?

సు—(విరహిణి వోలె) భగ్నవీణని ముట్టకండి. నేను మిమ్మల్ని పెళ్ళాడుతాను. మీ కెందు కింక యితరచింతలు ?

వెం—స్త్రీలకి ప్రపంచం మీదనే విశ్వాసం తక్కువనుకుంటాను. నిత్యమూ కనిపించే అప్పులమీద అసలే వుండదు కాబోలు, సుమతీ, నాకు మీ హృదయం కావాలి. హృదయ కవాటం తెరిచి మీ తీయటిబాధ చెప్పండి. అపశ్రుతి పలకనివ్వను,

సు—మీరా అపశ్రుతి పలకనివ్వనిది ? అది మీకు సాధ్యం కాదు.

వెం—నాకే సాధ్యం కాకపోతే ఎవరికీ సాధ్యం కాదు. చెప్పి చూడకూడదూ ?

సు—జెలసీతో జన్మంతా కుళ్ళిపోతారేమో ?

వెం—పరిపక్వం కానప్పుడు జెలసీ. నాకు జెలసీ ఏమిటి ? అందులో మీ గురించి.

సు—అయితే చెప్తాను వినండి. వోపికతో వినాలి. బాధపడకండేం !

వెం—(పైకి గంభీరంగా) చెప్పండి.

సు—మూడేళ్ళ క్రితం వేసంగిలో నేను ఒకర్ని ప్రేమించాను. విపరీతంగా ప్రేమించాను. చదువు మానేసి అతనితో లేచిపోదామనుకుని సర్వప్రయత్నాలూ చేశాను. తీరా స్టేషన్ జేరుకునే వేళకి నాన్న వెనకాలే వచ్చి మంచి మాటలు చెప్పి యింటికి పట్టుకొచ్చాడు. ఏంచెయ్యగలను

ఆడదాన్ని! అతని పేరు వసంత్. ఎంత ముద్దుగా వుందో పేరు!

అతనా డబ్బులేనివాడు; నేనా బీదదాన్ని; నాన్న కట్టుదిట్టం చేశాడు. ఇంకెక్కడికి పోతాను? ఈనాటికి మీ చరణదాసిని అవుతున్నాను.

వెం—(కుర్చీమీద వేళ్ళతో వాయిస్తూ) ఊఁ! కుంగిపోకండి! సుమతీ. (రెండు జేబుల్లోనుంచి వందల కట్టలు రెండు—అంటే యిరవైవేల రూపాయిలు తీసి) యివి తీసుకుని అతని దగ్గిరికి వెళ్ళి హాయిగా వుండండి.

సు—ఇంత సొమ్మూ నాకు నిజంగా యిస్తారా?...(అనుమానంతో) ఇచ్చినందుకు నా నుంచి ఏం కోరతారో!

వెం—ఏమీకోరను. నిష్కల్మష హృదయంతో తీసుకోండి.

సు—మీ రెందుకు యిలా యిస్తున్నారో అర్థంకావడం లేదు.

వెం—అర్థంకాదు. కొందరు మనుషులు అర్థంకారు. వారిని అర్థంచేసుకోవాలని ఎవరో అభాగ్యులు తాపత్రయపడి తమ స్వంత సుఖాన్ని చేతులారా చంపుకుంటారు. నేను మీకు ఎందుకు అర్థం అవాలి చెప్పండి? అయిదు నిముషాల క్రితం మిమ్మల్ని ఈ ఆయుధంతోనే బెదిరించాను. ఇప్పుడు అస్త్రసన్యాసం చేశాను. మీ మీద ప్రేమా?—కాదు. నా స్వభావంలోని ఔదార్యమా? అదీకాదు.

అందరి కంటె భిన్నంగా గొప్పగా, ప్రత్యేకంగా. వుండాలనే నా అహంభావం యిలాటి హటాత్సంఘటనలకి తావిస్తుంది.

సు—(నోట్లకట్టలు రెండూ తీసుకుని) దీనితో మా నాన్న అప్పు తీరుతుంది.

వెం—మీరు అప్పు తీర్చక్కర్లేదు. మీ నాన్నగారి బాకీ చెల్లురాయిస్తాను.

సు—మీ రెలాగయినా ఉదారులు. మీ ఋణం నే నెలా తీర్చుకోగలనో!

వెం—మీరు ఎక్కడో అక్కడ సుఖంగా వుండటమే నాకు ఆనందదాయకం.

సుమతి సోఫాలో నుంచి లేచి సుబ్రహ్మణ్యం వైపుగా వస్తుంది. అతను విస్తుబోయి నుంచుంటాడు.

సు—మీరే ఆ వసంత్. (రెండుచేతులూ చాస్తుంది. తెల్లబోయిన వెంకట సుబ్రహ్మణ్యం మొహం కర్టెన్ వెనక నించి సుమతి తండ్రి చూసి 'బతికాను బాబూ' అనుకుంటాడు.

(తెర)

కవిగారి మోసం

శ్రవ్య నాటిక

పాత్రలు

భీమకవి	(రచయిత)
జానకి	(అతని భార్య)
రామనాథం	(పబ్లిషరు)
వెంకటేశ్వర్లు	(బాంకు గుమాస్తా)
బాయ్	(ఆఫీసు కుర్రాడు)

జానకి—ఇంకా నిద్దర పక్కమీద వుండగానే దండకం మొదలెట్టావు ... అంటారు. ఏంచేసేది? నా చేతనయే దేముంది? పాలవాడు—ఏంటమ్మా మూణ్ణెల్లు అయింది సాయంత్రమయినా యివ్వకపోతే వీల్లేదు—అని బెదిరించి పోయాడు.

భీమకవి—(తాపీగా) కానీ...కాని రోజులు వొచ్చి నప్పుడు ఏంచేస్తాం! రెండు రోజులు పాలుపొయ్యడు—అంతేగా! కాఫీ పొడుం కూడా అయిపోయిందా, టీ యిచ్చావ్?

కవిగారి మోసం

శ్రవ్య నాటిక

పాత్రలు

భీమకవి	(రచయిత)
జానకి	(అతని భార్య)
రామనాథం	(పబ్లిషరు)
వెంకటేశ్వర్లు	(బాంకు గుమాస్తా)
బాయ్	(ఆఫీసు కుర్రాడు)

జానకి—ఇంకా నిద్దర పక్కమీద వుండగానే దండకం మొదలెట్టావు ... అంటారు. ఏంచేసేది ? నా చేతనయే దేముంది ? పాలవాడు—ఏంటమ్మా మూణ్ణెల్లు అయింది సాయంత్రమయినా యివ్వకపోతే వీల్లేదు—అని బెదిరించి పోయాడు.

భీమకవి—(తాపీగా) కానీ... కాని రోజులు వొచ్చి నప్పుడు ఏంచేస్తాం! రెండు రోజులు పాలుపొయ్యడు—అంతేగా! కాఫీ పొడుం కూడా అయిపోయిందా, టీ యిచ్చావ్ ?

జాన—ఏదో బి. యే. చదువుకున్నాడు కదా, పది రాళ్ళు సంపాదించి మా అమ్మాయిని పోషించలేకపోతాడా- అని మా నాన్న మీకు కాళ్ళు కడిగి కన్యాదానం చేశాడు గాని, ఇలాంటి పెంకిమూరి ఘటం అని తెలిసివుంటే, యింకో ళ్ళకి యిచ్చివుండును.

భీమ—నీ కీ బాధలు తప్పేవి?

జాన—అవును, అందులో పొరబాటేమి వుంది—ఏ ఆడదానికి వుండదండీ సుఖంగా వుండాలని?

భీమ—సుఖంగా ఉండాలని ఒక్క ఆడదానికే కాదు, మొగాడికూడా ఉంటుంది. సుఖపడటం మనుషులు నేర్చు కోవాలి, భర్తని ఆడిపోసుకోవడం మినహా భార్యలకి మరొక విద్య తెలుసా!—అని నా అనుమానం.

జాన—మా నాన్న నాకు మెట్రికు్యలేషన్ అయినా చెప్పించలేదు. చెప్పించివుంటే, నాలుగురాళ్ళు నేనే సంపా యించి పోద్దును.

భీమ—చూడు, జానకీ, కష్టాలు కలకాలం కాపరం ఉండవ్. కష్టాల్లోనే మనకి ఓర్పు కావాలి.

జాన—ఏం ఓర్పు—పోనిద్దురూ! మన దారిద్ర్యం ఈ జన్మకి తీరేది కనకనా?

భీమ—'ప్రకటకవీంద్రులే నృపతి పజ్జను నిర్ధనులై చరిం తురా వికృతపు జాడ్యమా దొరది—విత్తము లేకయెవారు పూజ్యులు'—అన్నాడు భర్తృహరి.

జాన—ఊఁ...బావుంది, బావుంది. కవిత్వంతో కాలక్షేపం చెయ్యదల్చుకున్నవారు, నా గొంతుకెందుకు కొయ్యాలంట! ఈ ఇద్దరు పిల్లల గతేంగాను! ఎన్ని చెప్పండి. ఈ కవులున్నారు చూశారూ, వీళ్ళ పెళ్ళాం బిడ్డలు పడే అవస్థ, పగవాళ్ళకి కూడా వొద్దు, బాబూ...

భీ—ఏం, పాపం...అంత శ్రమపడి పోతున్నావా?...

జా—(చిరాకుతో) శ్రమ అంటూ కేమిటి నెమ్మదిగా? మధ్యాహ్నం పన్నెండు గంటలకి కిరాణా కొట్టువాడు తయారవుతాడు. మూడుగంటలకి పుల్లల అడితివాడు, అయిదు గంటలకి పాలవాడు. పైగా—"లక్ష్మివారం ఫైసల్ చేస్తానోయ్ మీ అందరి బాకీ"—అని నవాబు దర్జాతో చెప్పేశారు. వాళ్ళు వొచ్చి నా గొంతుకమీద కూచుంటారు. మీరు చల్లగా తప్పుకుని, ఫ్యూరిమీదికిపోయి, రాత్రి పది గంటలకి యింటిమొహం చూస్తారు. నేను చెయ్యలేను... బాబూ, ఈ కాపరం, ఏ నుయ్యో...గొయ్యో......

భీమ—(కటువుగా) జా...న...కీ...!

జాన—(గాద్గదికంగా) ఎందుకండీ నా మీద కోప్పడ

కాదూ? నేనేం చేసేది చెప్పండి! ఈ కష్టాలకి అంతూ దరీ వున్నాయా?

భీమ—(మనవి చేస్తున్నట్టు) ఇవ్వాళ రామనాథం తప్పక యిస్తాడు. నేను పుస్తకం యిచ్చేసి మూడురోజు లయిందా, యివ్వాళ తప్పకుండా యిస్తాడు.

జాన—(దిగులుగా) నిన్న యివ్వనివాడు యివ్వాళ మాత్రం ఎందుకిస్తాడు?

భీమ—నిన్న వతను అసలు ఆఫీసుకే రాలేదు. వస్తే తప్పకుండా ఇచ్చివుండును. మూడొందలూ యివ్వకపోయినా ఒక వంద అయినా ఇచ్చివుండును. ఇవ్వాళ చూడు. మూడొందలూ పట్టుకొస్తాను. అదీగాక, అతను మనకి వూరికే ఇవ్వడం లేదుగా! పుస్తకం తర్జుమా పూర్తి అయిపోయింది. దాన్ని వాళ్ళు డిటెయిల్డుగా ప్రిస్క్రయిబ్ చేయించుకుని, మనకి మూడు వందలే యిచ్చినా, తనుమాత్రం మూడువేలో పది మూడువేలో రాబట్టుకుంటాడు—దానిమీద.

జాన—అతను ఎంత రాబట్టుకుంటే మనకేం. మన డబ్బు మన మొహాన పారేస్తే, అదే పదివేలు. మీరు ఉద్యోగం చెయ్యకూడదటండీ—మన కష్టాలు తీరుతాయి.

భీమ—ఉద్యోగం పురుషలక్షణం...అన్నమాట నిజమే గాని, కవికి కలమే జీవనోపాధి.

భార్య—నాకు చెప్పకండి అలాంటి పైత్యపు మాటలు... వీధిలోకి వెళ్ళి ఎన్ని గంటలకి వస్తారు?

భీమ—పన్నెండు కొట్టేలోపున.

(ప్రింటింగ్ మెషీన్లధ్వని—(ప్రెస్సాఫీస్)

బాయ్! సార్, సార్, లోపలికి వెళ్ళకూడదు సార్. కార్డ్?

భీమ—నా దగ్గర విజిటింగ్ కార్డులు లేవు.

బాయ్—అయితే, ఈ చీటీమీద రాయండి సార్.

భీమ—చీటీ లేదు, గీటీ లేదు. లోపలికిపోయి భీమకవిగారొచ్చారని చెప్పు.

బాయ్—అయ్యో తిడుతారు సార్...

భీమ—(శాసిస్తూ) వెళ్ళి చెప్పమంటే...

(పాజ్—దూరంనుంచి)

రామ—అదేమిట్రా బాయ్? కవిగారిని బయట నిలబెట్టావా? లోపలికి తీసుకురా.

భీమ—నమస్కారం, రామనాథంగారూ!

రామ—నమస్తే...నమస్తే...కూచోండి. ఈ పక్క కుర్చీలో కూచోండి కాస్త మెత్తగా ఉంటుంది. బాయ్, కాఫీ పట్టుకురారా...మాంచి ఎండలో వచ్చారే...

భీమ—రాక తప్పింది కాదు.

రామ—ఊ. ఊ. అనుకుంటూ నేవున్నా. మీ లాంటి వారిని కష్టపెట్టడం నా కెంతమాత్రం యిష్టం వుండదు. మధ్యాహ్నం...భోజనానికి వెళ్ళేటప్పుడు, మీ ఇంటిదగ్గిర ఆగి, మీకు కనుపించి వెళ్దామనుకుంటున్నాను. ఇంతలో మీరే వచ్చేశారు.

భీమ—దానికేమిలెండి......నిన్న నేను వొచ్చి వెళ్ళినట్టు మీవాళ్ళు చెప్పలేదూ?

రామ—(ఆశ్చర్యంతో) నిన్న వచ్చారా? మీరు?... నిజంగా?

భీమ—మీ మేనేజరుగారి టేబుల్ దగ్గిర గంటన్నర సేపు కూచున్నాను. ఎందుకని ఆయన అడగనూ లేదు. నేను చెప్పనూ లేదు. నేను వచ్చి వెళ్ళినట్టు మీకు తెలియ జెయ్యమని మాత్రం చెప్పాను. డబ్బుసంగతి వుంది చూశారూ. అది మీరూ నేనూ చూసుకోవలసింది; మూడో మనిషి దగ్గిర ఆవిషయం ప్రస్తావించడం లాహికీ కాదు, ఏమంటారు?

రామ—చూశారా...ఎంత పని జరిగిందో. మా స్టాఫ్ వొట్టి నిద్రమోతు నజ్జు. ఎవ రెవరో వచ్చి వెళ్ళారని చెప్పారుగాని మీ పేరే చెప్పలేదు సుమండీ. అపచారం—మన్నించాలి. యూ మస్ట్ ఎక్స్యూజ్ మీ. కాఫీ పుచ్చుకోండి.

భీమ—(కాఫీ తాగుతూ) చూడండి......ఇవ్వాళ పైకం తప్పనిసరిగా కావాలి...అయిదారేళ్ళ క్రితం యింత యిబ్బంది వుండేది కాదండి. నేనూ మా అన్నదమ్ములూ పంచుకునేటప్పటికి నాకంటూ ఏడెకరాల పొలం, రెండెకరాల మామిడితోటా వచ్చాయి. పొలంమీదా, తోటమీదా వచ్చే రాబడితో మా జీవితం హాయిగా వెళ్ళిపోయేది. మా అబ్బాయికి రెండేళ్ళు వచ్చేదాకా "డబ్బు అవసరం" అంటే ఏమిటో మాకు తెలిసేది గాదండి అప్పట్నించీ అడపా తడపా యిబ్బందులు పడుతూనే వున్నాము. ఇద్దరు రైతులు మా పొలం దున్నుతున్నారు. ఒకడు వొదిలితే ఒకడు బకాయి పెడుతూనే వున్నాడు.

రామ—ఏమోనండీ. పొలాలమీద వచ్చే ఆదాయం నమ్ముకునేందుకు వీల్లేనిది ఈ రోజుల్లో. ఆ పొలం అమ్మెయ్యక పోయారూ?

భీమ—నేను అమ్ముదామనుకున్నా, మా ఆవిడ మాత్రం అంగీకరించదు.

రామ—ఆస్తి మీ పేరున వుండగా ఆవిడ యిష్టమేమిటి?

భీమ—అది నిజమే అనుకోండి. నన్ను కట్టుకుంది కనక ఆమె ఇష్టాన్ని నేను పాటించకపోతే ఎలా?

రామ—మీరు చాలా మంచివారు. చాలామందికవులు గంగిగోవుల్లాటివారు.

భీమ—కవులు మంచివాళ్ళేగాని, అంత మరీ మంచి వాళ్ళు గారండోయ్ !

రామ—మీ రింకొక్క రెండురోజులు ఆగ గలిగితే...

భీమ—ఏమిటి ? పైకానికా ?

రామ—ఆఁ...

భీమ—చంపేశారు. ఇవ్వాళ రిక్త హస్తాలతో ఇంటికి వెళ్ళడం బదులు ఏట్లోకి వెళ్ళడం మంచిది.

రామ—ప్రింటింగ్ ట్రేడ్ మునుపటిలా కాదండి. కాయితం పౌను అణా, అణాకానికి అమ్మడం నాకు తెలుసు! ఈ నాడు పౌను తొమ్మిదణాలకి దొరకడం లేదు. ఇన్ని పేజీలు పుస్తకం యింత ధరకే అమ్మాలి...అని నియామకం ఒక టేడిసింది. పబ్లిషర్ రామనాథానికి ఒక కారూ, ఒక బంగళా, ఒక పెద్ద ప్రెస్సూ వుందని పై ఆర్భాటమేగాని లోగుట్టు పెరుమాళ్ళకెరుక సుమండీ... రెండేళ్ళక్రితం అంతా అయిపోయిందను కున్నాను. కాని, ఆ ఏడుకొండలవాడి ధర్మమా అంటూ బండి ఎలాగో లాక్కొస్తున్నాను.

భీమ—పేద అరుపు లెద్దురూ అవి...మీరు మూడు వందల రూపాయలు ఇవ్వాళ ఇవ్వక పోతే, ఇక్కడ సత్యాగ్రహం చేస్తాడు, భీమ కవి.

రామ—సత్యాగ్రహమే...(నవ్వి) అంతపని చెయ్యనిస్తానా ? తల తాకట్టు పెట్టి అయినా మీ కష్టానికి ఆదుకోనూ ? మీకిప్పూట అర్జంటుగా ఎంత కావాలో చెప్పండి.

భీమ—మళ్ళీ దాన్ని ముక్కలుగా చెయ్యకండి. మూడొందలూ యిచ్చెయ్యండి ఈ సారికి. మీరు నము తారో నమ్మరో, పదిహేను రోజులక్రితం నాభార్య గాజులు కూడా తాకట్టు పెట్టాను. మూడొందలూ ఒక్కసారి పుచ్చు కోవచ్చునని ఆవేళ మీరు ఏభై రూపాయలు అడ్వాన్సుగా ఇస్తానన్నా వొద్దన్నది. అంచేత......

రామనాథం కాలింగ్ బెల్ నొక్కుతాడు

బాయ్—సార్.

రామ—అకవుంటెంట్ దగ్గిరికి వెళ్ళి చెక్ బుక్ "డి" తీసుకురా.

భీమ—మళ్ళీ చెక్కు ఎందుకండీ?—కాష్ యిప్పిం చేద్దురూ...

రామ—మీరు రావడానికి పది నిమిషాల క్రితమే ఆ సిరాలవాడు—అనగా ప్రింటింగ్ ఇంక్సువాడు—వొచ్చి కాష్ బాక్సు వూడ్చేసి పట్టుకెళ్ళాడు.

భీమ—మీరు ఆ చెక్కు ఏ బాంకుమీద ఇస్తున్నారు?

రామ—బజాల్లో దేనండీ... వెళ్ళే దార్లోనే...

భీమ—సరే అలాగే కానివ్వండి.

బాయ్—ఇదిగోసార్. చెక్ బుక్.

రామ—రెండు వందలకి రాస్తాను.

భీమ—కాదు, కాదు.

రామ—రెండువందల యాభై.

భీమ—మళ్ళీ కొసరు ఉంచకండి.

రామ—సరి...ఈసారి మీ మాటే కానివ్వండి. ఇదిగో చెక్కు మూడువందల రూపాయలకి.

భీమ—థాంక్స్...వోచరు తీసుకోరూ?

రామ—ఆఁ...మీ రెక్కడికి పోతారు, నే నెక్కడికి పోతాను...వోచరు పోస్టులో పంపుతాము...ఇస్తున్నది చెక్కేగా...పై నెల మొదటివారంలో మీకు మరొక పుస్తకం యిస్తాను తర్జుమాకి. దానికూడా పేజీకి రెండు రూపాయలకంటె ఎక్కువ ఇచ్చుకో లేనండోయ్. 250 పేజీల పుస్తకం.

భీమ—అలాగే, పంపండి...పదిరోజులలో తర్జుమాచేసి యిచ్చేస్తాను.

* * * *

(దూరంగా) (43, టోకెన్ నెంబరు ఫార్టీ త్రీ. టోకెన్ నెంబరు ఫార్టీ త్రీ. టోకెన్ యిటివ్వండి. మీ చెక్కు మొత్తం ఎంత?)

వెంకటేశ్వర్లు—ఏం బ్రదర్ ఎక్కడ వుంటున్నావ్!

భీమ—ఎవరు వెంకటేశ్వర్లా—నువ్వు ఈ వూరువచ్చి ఎన్నాళ్ళయింది?

వెం—రెండు నెలలవుతుంది. మనం ఏడాదిన్నర క్రితం సామర్లకోట ప్లాట్‌ఫారమ్ మీద కలుసుకున్నాం. అంతేగా? నన్ను కాకినాడ నుంచి విశాఖపట్నం ట్రాన్స్‌ఫర్ చేశారు. అక్కడనుంచి ఈవూరు వచ్చాను. నీకేం...కవివి. అదృష్ట వంతుడివి. పెద్దలు సంపాయించిన పిత్రార్జితంకూడా కాస్త వున్న వాడివి. మాకు మల్లే ట్రాన్స్‌ఫర్లూ, గీన్స్‌ఫర్లూ ఉండవు. మీ ఇల్లెక్కడ?"

భీమ—రామారావు పేటలో...నాలుగవ వీధి.

వెం—అలాగా...మా ఏజంటూ రామారావు పేట లోనే ఉంటున్నాడు. ఏమిటి, పనిమీద వచ్చినట్టున్నావ్...

భీమ—ఆ! ఏం లేదు! చెక్కు ఒకటి ఉంది.

వెం—ఏదీ, యిటు తే...ఎవరిది ?

భీమ—పబ్లిషర్ రామనాథంగా రిచ్చినది.

వెం—వాళ్ళ కేదయినా పుస్తకం రాసిచ్చావా ? వాళ్ళ చెక్కుల విషయంలో మాత్రం శాస్త జాగ్రత్త, భాయీ.

భీమ—(ఆదుర్దాతో) ఏం...ఏం ?

వెం—మూడొందల చెక్కా ? రామనాథంగారి బాలెన్సు—(లెడ్జరు పేజీలు తిరగేస్తూ) 242—7—5 చూడు. భీమారావు, నీకో చిన్నకిటుకు చెప్పనా ?

భీమ—ఈ చెక్కు మారదంటావా ?

వెం—ఖంగారు పడకు. నేను చెబుతా నుండు... 242—7—5 పైసలలోనూ పది రూపాయిలు కొట్టెయ్. ఏదైనా మినిమమ్ లేనిదే ఏ చెక్కూ పాస్ చెయ్యడానికి వీల్లేదు. అప్పుడు బాలెన్స్ 232—7—5. నీ జేబులో గాని 68 రూపాయలు వున్నాయా ?

భీమ—68 రూపాయలా ? ఆరణాలు కూడా లేవు...

వెం—అవునవును. ఈ రోజుల్లో 68 రూపాయిలు ఎవరి జేబులో వుంటాయి. కనుక...రామనాథంగారి అక్కవుంటులో 68 రూపాయలు డిపాజిట్ చేస్తున్నట్టు చలానా రాసి, అక్కడ కాషియర్ కి యియ్యి.

భీమ—ఇస్తే ?

వెం—నీకు 300 లోనూ 68 పోగా మిగతా 232 రూపాయలూ ముడతాయి. లేకపోతే ఈ చెక్కు నీకు యివ్వాళే కాదు కదా, యింకో నెల్లాళ్ళకికూడా కాష్ కాదు. భీమారావు నా ఫ్రెండ్—అతనికి సాయంచేశాను అంటే, మా ఏజంటు నన్నేమీ అనడు...అదంతా నేను చెప్పుకుంటాను ...నీ కెందుకు ? ట్రాన్సాక్షన్ ఏమిటో తెలుస్తోందా ? నువ్వు 68 రూపాయలు రామనాథంగారి అక్కౌంటులో కట్టావు; అది నా లెడ్జరులో పోస్టయింది; ఆయన అక్కౌంట్ బాలెన్సు 310-7-5; అప్పుడు నీ మూడువందల రూపాయల చెక్కు పాస్ చేశాను; కాష్ అయింది... తెలుస్తోందా ?

భీమ—(వణికే కంఠంతో) ఆ... తెలిసింది. నీ మేలు ఏనాటికీ మరవలేను, వెంకటేశ్వర్లూ.

వెం—వోల్డ్ ఫ్రెండ్సుము—మనం ఒకళ్ళ కొకళ్ళం సాయపడకపోతే ఎలా ?

మ్యూ జి క్

భీమ—జానకీ, ఇవిగో—చేతికి గాజులేసుకో.

జాన—(సంతోషంతో) మళ్ళీ యివి కంటజూస్తా ననుకో లేదండి. ఆ రామనాథంగారి పీకెలమీదకూచుని తీసుకొచ్చి నట్టున్నారు. ఎలా యిచ్చాడండీ ?

భీమ—ఇవ్వక ? చాకిరీ చేశాం...అణాపైసలతో పుచ్చుకున్నాం...ఈ పుణ్యాం రామనాథానిది కాదు, మా ఫ్రెండు వెంకటేశ్వర్లుది.

జాన—అలాటి యోగ్యు లుండబట్టే లోకం యింకా యిలావుంది. ఎంత మంచివాడండీ ఆ వెంకటేశ్వర్లుగారు...

భీమ—బాకీలన్నీ తీర్చేశావా? ఇంక పదిరోజులలో ఆ తోట తాలూకు పైకం రావాలి. అదికూడా వస్తే...

జాన—పదిరోజులు కాదు. ఇంకో నెల్లాళ్ళ దాకా ఏమీ యిబ్బంది లేదు. ఇంట్లోకి కావలసిన సరుకులన్నీ తెప్పించాను. అందరి బాకీలు తీర్చేశాను. ఇంకా 72 రూపాయిలు వున్నాయి...తొల్లలు.

భీమ—రేపు నాకొక రెండు వస్త్రాల తెల్లకాయితాలు మాత్రం తెప్పించిపెట్టు.

జాన—కవిత్వానికా?

భీమ—నా పిచ్చి నా కానందం...(కారు హారన్... రెండుసార్లు) రండి......రండి. జానకీ, రామనాథంగారొచ్చారు. కాస్త కాఫీ పెట్టియియ్యి...కూర్చోండి.

రామ—చూడండి. మధ్యాహ్నం చిన్న పొరబాటు జరిగింది. ఈ వందరూపాయిల నోటు దగ్గిర వుంచుకొని, చెక్కు యిటు యిప్పించండి. బాంకులో అంత కేష్ లేదని మీరు వెళ్ళిన తర్వాత అకవుంటెంటు చెప్పాడు.

భీమ—నోటు యిటు తెండి. జానకీ, ఆ నోటు బీరువాలో పెట్టి రామనాథంగారికి 32 రూపాయలు తీసుకొచ్చి యియ్యి.

రామ—అదేమిటి.....32 రూపాయి లేమిటి?

భీమ—నా చేతిది 68 రూపాయలు వేస్తేగాని, మధ్యాహ్నం మీ రిచ్చిన చెక్కు కాష్ కాలేదు.

రామ—(ఖంగారుగా) అయితే, నా చెక్కు కాష్ అయిందా ?

భీమ—పబ్లిషర్ రామనాథంగారి చెక్కు కాష్ కాక పోవడ మేమిటి ?—కాష్ అయింది. జానకీ, ఏదీ పైకం ? ఇదిగోనండీ 32 రూపాయిలు. మన బాకీ యింతటితో శ్రీరామ.

రామ—(కోపంతో) బాంకు వాళ్ళు ఎలా కాష్ చేశారండీ ఆ చెక్కు ?

భీమ—నేను 68 రూపాయలు నా జేబులో నుంచి తీసి కడితే...

రామ—మీ దగ్గర దమ్మిడీ లేదన్నారే మధ్యాహ్నం ??

భీమ—ఆ కథంతా యిప్పుడెందుకులెండి...

రామ—కవిగారు అసాధ్యుల్లావున్నారే ! 18 ఏళ్ళ బట్టి వ్యాపారం చేస్తున్న రామనాథాన్నే బోల్తాకొట్టించారు. ఎంత మోసం, ఎంత మోసం......

భీమ—నాదా మోసం ?

ACC. NO - 7700.

సమాప్తి.

894.8132
CHA Rs. 1-00